• మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ల పంపిణీ ప్రారంభం




నల్లగొండ డైట్ పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ పంపిణీని ప్రారంభిస్తున్న ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి 6

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

నల్లగొండ

శుక్రవారం 18 ఆగస్టు 2017

వంటింట్లో... ఉల్లి మంట



చుక్కలు చూపుతున్న ధర

మూడు రోజుల్లో రూ.12 నుంచి రూ.35కు పెరుగుదల

దిగుబడి ప్రాంతాల్లో ధరలే కారణం

కొత్త పంట వస్తేనే తగ్గుతుందంటున్న వ్యాపారులు

ఉమ్మడి జిల్లాలో నిత్యం 165 టన్నుల వినియోగం

ఉల్లి లేకుండా ఏ వంటా కుదరదు.. కూరల్లో ఉల్లికి అత్యంత ప్రాధాన్యం. అటువంటి ఉల్లి ధర వింటుంటే సామాన్యుడు ఉలిక్కిపడుతున్నాడు. రోజురోజుకూ పెరుగుతున్న ఉల్లి ధర కోయకుండానే కన్నీరు పెట్టిస్తోంది. మూడు రోజుల క్రితం కిలో రూ.10 నుంచి రూ.12 వరకు ధర పలికిన నాణ్యమైన ఉల్లిగడ్డ ప్రస్తుతం రూ.30 నుంచి రూ.35 వరకు పెరిగింది. నాసి రకం ఉల్లిగడ్డ ధర కూడా రిటైల్‌గా రూ.20 నుంచి రూ.25వరకు పలుకుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11,00,119 కుటుంబాలు ఉన్నాయి. ప్రతి కుటుంబం 150 గ్రాముల ఉల్లిగడ్డ వినియోగిస్తోంది. అంటే ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నిత్యం 165 టన్నుల ఉల్లి అవసరం. ఉల్లిగడ్డకు పూర్తిగా ఇతర రాష్ట్రాలపైనే అధారపడాల్సి వస్తోంది. అయితే అక్కడ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. 8లో

నాణ్యమైన గడ్డ ధర	
మూడు రోజుల క్రితం(కిలో)	రూ.10-రూ.12
ప్రస్తుతం	రూ.30-రూ.35
నాసిరకం గడ్డ ధర రిటైల్‌గా	రూ.20-రూ.25

లెక్కల చిక్కులు!

7



- భూ విస్తీర్ణం సర్వేతో అయోమయం
- క్షేత్రస్థాయిలో భూమి తక్కువ, పాస్‌బుక్కుల్లో ఎక్కువగా...
- అసలు విస్తీర్ణం తేలక సర్వేల మీద సర్వేలు
- రెవెన్యూ, వ్యవసాయ శాఖ రికార్డుల్లో వ్యత్యాసం
- పాత రికార్డులతో కుస్తీ పడుతున్న వీఆర్వోలు

(నల్లగొండ)

జిల్లాలో సాగులో ఉన్న భూమి, పాస్ బుక్కుల్లో నమోదైన దానికి లెక్కల్లో తేడాలుండటం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. గతంలో రైతు సమగ్ర సర్వే నిర్వహించిన ప్రభుత్వం ఆ తర్వాత ప్రతీ సెంటు భూమిని లెక్కించేందుకు సమాయత్తమవుతోంది. పటేల్, పట్వారీ వ్యవస్థ ఉన్న హయాంలో రికార్డుల్లో ఇష్టానుసారంగా నమోదు చేయడంతో ప్రస్తుతం అవి ఇబ్బందిగా మారాయి. వీటి లెక్క తేల్చేందుకు వీఆర్వోలు రికార్డులతో కుస్తీ పడుతున్నారు.



కొనసా..గుతోంది

- నత్తనడకన దళితులకు భూ పంపిణీ
- నిర్లక్ష్యం చేస్తున్న అధికార యంత్రాంగం
- భూమిని గుర్తించి కొనుగోలులో తాత్సారం
- సకాలంలో స్పందించని తహసీల్దార్లు
- పర్యవేక్షణ లోపంతో ముందుపడని పథకం

7

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

నిరుపేద దళితులందరికీ మూడెకరాల భూమి పంపిణీ పథకం ఎన్నికలకు హామీగానే మిగులుతోంది. వారికి పంపిణీ చేసేందుకు భూములను గుర్తించే విషయంలో తహసీల్దార్లు స్పందించడం లేదు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ కూడా కరువైంది.

పరువుపోతోందని దంపతుల

ఆత్మహత్యాయత్నం

భర్త మృతి 3

పాస్‌పోర్టు కార్యాలయానికి

స్థల పరిశీలన

20

మెప్మా కార్యాలయంలో తాత్కాలికంగా...

ప్రయోగానికి దూరంగా..

- అవకాశాలను అందిపుచ్చుకోవడంలో వెనుకబాటులో ఉమ్మడి జిల్లా విద్యార్థులు
- అయినా చాలా అంశాల్లో ఇప్పటికీ అవకాశం
- ఏఏవైవోజీకి కరువైన స్పందన
- ఇన్‌స్పైర్ అవార్డు నమోదుకు సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగింపు
- సెప్టెంబర్ రెండోవారం నుంచి డ్రామా పోటీలు
- 28 నుంచి జాతీయ సైన్స్ కాంగ్రెస్.....
- నవంబర్ 26న జాతీయస్థాయి మంథన్ పోటీ పరీక్ష

(భువనగిరి టౌన్)

అభివృద్ధిలో కీలకమైన సైన్స్, పరిశోధనలపై విద్యార్థుల్లో క్రమేపీ ఆసక్తి తగ్గుతోంది. ప్రోత్సహించాల్సిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా పలు కారణాలు సాకుగా చూపుతూ నిర్లిప్తత పాటిస్తున్నారు. అకాడమిక్, పోటీ పరీక్షలే లక్ష్యంగా విద్యార్థులను సిద్ధం చేస్తూ వారిలో పరిశోధనాసక్తికి అడ్డుకట్ట వేస్తున్నారు. ఫలితంగా దేశానికి, సమాజానికి ఉపయోగపడాల్సిన విద్యార్థుల మేధోసంపత్తి కుచించుకుపోతుండటంతో మన అందరికి తీరని నష్టం వాటిల్లుతున్నది. ఈ మేరకు ప్రభుత్వాలు తమ వంతుగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, పరిశోధనాసక్తిని వెలికితీసే లక్ష్యంతో వివిధ పథకాలను అమలు చేస్తున్నా అందిపుచ్చుకోవడంలో ఉమ్మడి జిల్లా విద్యార్థులు, పాఠశాలలు కూడా వెనుకంజలోనే ఉన్నాయి. ఇప్పటికైనా తీరు మారకుంటే మున్ముందు మరింత నష్టం వాటిల్లే ముప్పు ఉంది. ఈ మేరకు ప్రభుత్వం వివిధ రూపాల్లో కల్పిస్తున్న వివిధ అవకాశాల్లో కొన్నింటికి ఈ సంవత్సరానికి గడువు ముగిసినా మరికొన్నింటికి ఇంకా అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు మేల్కొవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ సారి అంశం ఏమిటంటే

'స్వచ్ఛభారత్, విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర పాత్ర- వాగ్దానాలు- సవా ళ్లు' అనే అంశంపై పోటీలు జరుగుతాయి.

ఇన్‌స్పైర్ అవార్డు అంశం.....

మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా స్వచ్ఛభారత్, స్వస్థభారత్‌తో పాటు ఆరోగ్య పరిరక్షణ, సైన్స్‌లో వినూత్న ప్రయోగాలు గణితంలో కొత్త ఆలోచనలు, రవాణ అంశాలపై ప్రయోగాలను ప్రదర్శించవచ్చు.



సైన్స్ సెమినార్....

విద్యార్థుల్లో శాస్త్రీయ అలోచనలను, విశ్లేషనాత్మక పరిధిని పెంచే లక్ష్యంతో ప్రతీ ఏటా నిర్వహించే



జాతీయ సెమినార్‌కు కేంద్రం షెడ్యూల్‌ను విడుదల చేసిన బెంగుళూర్‌లోని విశ్వేశ్వరయ్య ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది పాఠశాల స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు 'జాతీయ సైన్స్ సెమినార్' ను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మండల స్థాయిలో ఆగస్టు 28 నుంచి 31 వరకు జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 11 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. జాతీయ స్థాయి కార్యక్రమం మాత్రం నవంబర్ 8వ తేదీన కోల్‌కత్తాలోని బిర్లా ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియంలో నిర్వహిస్తారు.

ఎస్ఐఎస్‌డీఎఫ్- 2017...

సమాజానికి సైన్స్ ఆవశ్యకతను కళల రూపకంగా తెలియజేసే లక్ష్యంతో విశ్వేశ్వరయ్య ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం (వీఐటీఎం) ఆధ్వర్యంలో ప్రతి ఏటా సౌత్ఇండియా సైన్స్ డ్రామా ఫ్రెస్టివెల్ (ఎస్ఐఎస్‌డీఎఫ్)ను నిర్వహిస్తారు. ఈ మేరకు ఎస్ఐఎస్‌డీఎఫ్-2017 ప్రధాన అంశాలను వీఐటీఎం విడుదల చేసింది. సైన్స్ అండ్ సొసైటీ ప్రధాన అంశంగా, గ్రీన్‌ఎనర్జీ, డిజిటల్ ఇండియా, స్వచ్ఛభారత్, క్లీనింగ్ ఆఫ్ రీవర్స్ ఉప అంశాలపై పోటీలు జరగనున్నాయి. 8, 9, 10వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చు. విజేతలకు పారితోషకాలు ఉంటాయి, జిల్లా స్థాయిలో సెప్టెంబర్ రెండోవారం రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ రెండోవారం, జాతీయ స్థాయిలో ముంబాయిలో నెహ్రూ సైన్స్ సెంటర్‌లో జనవరి 2018లో పోటీలు జరుగుతాయి.

ఇన్‌స్పైర్ నమోదుకు గడువు పొడిగింపు...

విద్యార్థుల్లో దాగి ఉన్న మేధోసంపత్తిని, సృజనాత్మకతను, పరిశోధనాసక్తిని వెలికితీసే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇన్‌స్పైర్ అవార్డు నమోదు గడువు ఈ నెల 15వ తేదీతో ముగిసింది. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి సుమారు 1,200 ఉన్నాయి. ప్రతి పాఠశాల నుంచి 5 నుంచి 9వ తరగతి వరకు ఒక్కో తరగతి నుంచి ఒకరి చొప్పున అవార్డుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు కానీ గడువు ముగిసిన నాటికి కేవలం సుమారు 700 మంది విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు. దీంతో దరఖాస్తు స్వీకరణ గడువును సెప్టెంబర్ 17వ తేదీ వరకు పొడిగించారు. అవార్డుకు ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి కేంద్రం రూ.5వేల చొప్పున అందజేస్తుంది. ఈ మొత్తంతో ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రతిభ ఆధారంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనవచ్చు. పరిశోధన అంశానికి బహుమతులు పొందవచ్చు, పేటెంట్ హక్కులు కూడా పొందవచ్చు.

జాతీయ స్థాయి మంథన్ 2017-18 పరీక్ష

విద్యార్థుల్లోని శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయ స్థాయి ప్రతిభాన్వేషణ పరీక్ష విద్యార్థి విజ్ఞాన మంథన్ 2017- 2018 పరీక్షల రిజిస్ట్రేషన్ తుది గడువు సెప్టెంబర్ 20. ప్రభుత్వరంగ సంస్థలైన ఎన్‌సీఈఆర్‌టీ, సీబీఎస్ఈ, డీఎస్‌టీ, విజ్ఞాన్ ప్రసార్, విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహిస్తారు. ఆన్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుంది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 26న పరీక్ష జరుగుతుంది. 26 డిసెంబర్ పరీక్ష ఫలితాలు వెల్లడిస్తారు. విజేతలకు సర్టిఫికెట్లు, పారితోషికం అందజేస్తారు. పరిశోధన సంస్థలను సందర్శించే అవకాశం కల్పిస్తారు. ఇది జాతీయస్థాయిలో నిర్వహించే అతిపెద్ద విజ్ఞానశాస్త్ర పోటీ పరీక్ష.

పోటీ జరిగే విధానం..

సెమినార్‌లో పాల్గొనే విద్యార్థులు నిర్దేశించిన అంశంపై ఆరు నిమిషాల వ్యవధిలో వివరించాల్సి



ఉంటుంది. అనంతరం అదే అంశంపై రెండు నిమిషాల పాటు న్యాయ నిర్ణేతల ప్రశ్న, జవాబుల కార్యక్రమం ఉంటుంది. ఇందులో మూడు ప్రశ్నలు అడుగుతారు. వాటిలో కనీసం రెండు ప్రశ్నలకు రెండు నిమిషాల వ్యవధిలో సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. సెమినార్ ప్రారంభానికి ముందు రాత పద్ధతిలో ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉంటుంది. మొత్తం 100 మార్కుల్లో విజ్ఞానశాస్త్ర అంశం ప్రజంటేషన్, అనర్గళంగా ప్రసంగించడం, భౌతిక, రాత పరీక్షల్లో సమాధానాలు తెలిపే సామర్థ్యం, విజువల్స్‌ను, చార్ట్‌లను ఉపయోగించే తీరుపై మార్కులను కేటాయిస్తారు.

ఏఏవైవోజీకి కరువైన స్పందన



మాజీ రాష్ట్రపతి, ప్రసిద్ధ శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తితో ప్రతీ పాఠశాలను ప్రయోగశాలగా, ప్రతి విద్యార్థిని శాస్త్రవేత్తగా తీర్చిదిద్దే సంకల్పంతో కేంద్రప్రభుత్వం ప్రారంభించిన అటల్ టిన్‌కరింగ్ ల్యాబ్స్ అండర్ అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఏవైవోజీ)కు ఉమ్మడి జిల్లాలో స్పందన కరువైంది. నిబంధనలు పాటిస్తూ ఈనెల 15లోపు ఏఏవైవోజీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి స్పందన కరువైంది. పథకానికి ఎంపికైతే రెండు దఫాల్లో రూ. 20 లక్షలు లభించేది. ఆ మొత్తంతో పాఠశాలలు, సైన్స్‌ల్యాబ్‌లు ఏర్పాటు చేసి ఐదేళ్ల పాటు జాతీయ స్థాయి ప్రముఖుల పర్యవేక్షణలు, విద్యార్థులు పరిశోధనలు చేసే అవకాశం లభించేది. ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించడంలో అధికారులు, ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో విఫలమయ్యారు.

● అవకాశాలు అందిపుచ్చుకోవాలి



సైన్స్, పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు, పాఠశాలలు అందిపుచ్చుకోవాలి. ఇందుకు తల్లిదండ్రులు కూడా తమవంతు సహకారం అందించాలి. అభివృద్ధి సైన్స్, పరిశోధనలపై మాత్రమే ఆధారపడి ఉందని అందరూ గ్రహించాలి. ఈ దిశగా విద్యార్థులను సమాయత్తం చేసేందుకు జిల్లా సైన్స్ శాఖ నుంచి తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాం.

● దాసరి చిన్నం మాల్లారెడ్డి, రైతు, హాజీపుర్

'మెనూ పాటించకపోతే చర్యలు'



హాస్టల్‌లో భోజనాలను పరిశీలిస్తున్న బాల్‌సింగ్

చింతపల్లి: హాస్టళ్ల విద్యార్థులకు మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని దేవరకొండ డివిజన్ సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆర్. బాల్‌సింగ్ హెచ్చరించారు. పేరుకే మెనూ - పెట్టింది తినూ అర్ధాకలితో విద్యార్థులు, పట్టించుకోని అధికారులు అనే శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతి మినీలో కథనం ప్రచురితం కావడంతో జిల్లా అధికారులు స్పందించారు. జిల్లా అధికారుల ఆదేశాలమేరకు బాల్‌సింగ్ గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, ఆనందనిలయం హాస్టల్‌లను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. రెండు హాస్టళ్లలోని విద్యార్థులను అడిగి మెనూపై ఆరాతీశారు. ఈ సందర్భంగా బాల్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. 10వ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని వార్డెన్లకు సూచించారు. ఆయన వెంట ఎస్సీ, ఆనందనిలయం హాస్టళ్ల వార్డెన్లు ఎం. శ్రీనివాసులు, రుణదేవిలు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆటో ఢీ: వృద్ధుడి మృతి

ఎల్లారెడ్డిగూడెం (నార్కట్‌పల్లి): రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ఆటో ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి మండలంలోని ఎల్లారెడ్డి గూడెం బస్ స్టేజీ వద్ద జరిగింది. ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇంద్రకంటి పాపయ్య (80 రోడ్డు దాటుతుండగా నార్కట్‌పల్లి నుంచి నల్లగొండకు ప్రయాణికులతో వెళుతున్న ఆటో అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాపయ్యను నల్లగొండ నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఈశ్వర్ ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్ఐ గోవర్ధన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చని కుటుంబంలో చిచ్చుపెట్టిన నింద

● భార్యకు క్రిమిసంహార మందు తాగించి తనూ తాగిన భర్త ● భర్త మృతి ● చికిత్స పొందుతున్న భార్య

డిండి: ఓ పోకిరీ ప్రచారం నిండు ప్రాణాన్ని బలిగొంది. అతడు ప్రచారం చేసిన నింద ఓ నిండ పచ్చటి కుటుంబంలో చిచ్చు పెట్టింది. పరువుపోయిందని భార్యకు క్రిమిసంహార మందు తాగించి తనూ తాగాడు. ఈ ఉదంతంలో భర్త మృతి చెందగా భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. డిండి మండలం వావిల్‌కోల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లిలో సోమిడి యాదయ్య భార్య అనితకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని గ్రామానికి చెందిన యాసాని హనుమంతరెడ్డి ప్రచారం చేశాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన యాదయ్య (35) బుధవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న దేవుడికి కొబ్బరికాయ కొడదామని భార్య అనితను తీసుకు వెళ్లాడు. పొలం వద్ద ఉన్న క్రిమిసంహారక మందు భార్యకు తాగించి తానూ తాగాడు. తన సెల్‌ఫోన్ ద్వారా అనిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. పొలం వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు ఇద్దరినీ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో యాదయ్య మృతి చెందాడు. భార్య అనితను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని అమ్మ ఆసుపత్రికి తరలించారు. యాదయ్య భార్య అనితకు గ్రామానికి చెందిన ఓ యువకుడికి వివాహేతర సంబంధం ఉన్నట్లు అదే గ్రామానికి చెందిన యాసాని హనుమంతరెడ్డి గ్రామంలో ప్రచారం చేశాడు. ఈ విషయాన్ని తన స్నేహితుల ద్వారా తెలుసుకున్న ఆ యువకుడు ఈ నెల 15వ తేదీన డిండి పోలీస్‌స్టేషన్‌లో హనుమంతరెడ్డిపై ఫిర్యాదు చేశాడు. 16వ తేదీన గ్రామ పెద్దల ముందు ఎస్ఐ పంచాయతీ నిర్వహించగా తను గ్రామంలో చేస్తున్న ప్రచారం తప్పేనని ఒప్పుకున్నాడు. ఈ విషయమై గ్రామం మొత్తం తెలియడంతో తీవ్ర మనస్తాపం చెందిన యాదయ్య తన భార్యకు క్రిమిసంహారక మందు తాగించి తనూ తాగాడు. కుమారుడి మృతుకి, కోడలు ఆత్మహత్యాయత్నానికి హనుమంతురెడ్డే కారణమని తండ్రి అంజయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యాదయ్య మృతదేహానికి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించేందుకు కుటుంబసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. హనుమంతరెడ్డిని అరెస్ట్ చేసేవరకు తాము పోస్టుమార్టం నిర్వహించనీయబోమని రాస్తారోకో చేశా రు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. డిండి ఎస్ఐ ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



యాదయ్య మృతదేహం, ఇన్‌సెట్లో ఫైల్‌ఫొటో

ఆటోలో వెళుతుండగా రూ.8.50 లక్షలు మాయం?

● పోలీసులకు ఫిర్యాదు చేసిన శ్రీదేవి ప్రసన్న రైస్ ఇండస్ట్రీ మేనేజర్ దేవిరెడ్డి వెంకట్ రెడ్డి



నగదు చోరీ అయిన బ్యాగ్, ఇన్‌సెట్లో వ్యాపారి

మిర్యాలగూడ అర్బన్: ఆటోలో ప్రయాణిస్తున్న రైస్‌మిల్లు బ్యాగ్ నుంచి నగదు చోరీ అయిన ఘటన గు రువారం పట్టణంలో జరిగింది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నేరేడుచ ర్ల మండలం చిల్లేపల్లి గ్రామసమీపంలోని శ్రీదేవిప్రస న్న రైస్ మిల్లు మేనేజర్ దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి బియ్యం విక్రయాలకు సంబంధించిన డబ్బును తీసుకు వచ్చేందుకు బుధవారం హైదరాబాద్‌కు వెళ్లాడు. అక్కడి బియ్యం వ్యాపారుల నుంచి రావాల్సిన రూ.9.35 లక్షల నగదును తీసుకుని బ్యాగ్‌లో సర్దుకుని నోట్ల కట్టల పైభాగాన దుస్తులు ఉంచి ఎల్‌బీ నగర్ వద్ద బస్సు ఎక్కాడు. గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మిర్యాలగూడలోని రాజీవ్‌చౌక్ వద్ద బస్సు దిగి నేరేడుచర్లకు వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉన్నాడు. గంట వరకు బస్సు రాకపోవడంతో అదే రూట్లో వెళ్లే షేరింగ్ ఆటో ఎక్కాడు. అప్పటికే ఆటోలో మహిళా ప్రయాణికులు నిండుగా ఉండటంతో డ్రైవర్ పక్కన కూర్చొన్నాడు. ముందు సీట్లో కూర్చొని బ్యాగు పట్టుకోవడం ఇబ్బందిగా ఉండటంతో వెనుక సీట్లో కూర్చొన్న ఓ అపరిచిత మహిళకు బ్యాగ్ ఇచ్చాడు. రాజీవ్‌చౌక్ నుంచి ఈదులగూడ వరకు ప్రయాణించిన సదరు మహిళ తనకు ఇక్కడ పని ఉందంటూ వ్యాపారికి బ్యాగ్ అప్పగించి ఆటో దిగింది.. సదరు మహిళతోపాటు మరో ఇద్దరు మహిళలు కూడా అక్కడే ఆటో దిగారు. ఆటోలో కూర్చున్న మహిళ నేరేడుచర్ల వరకు వస్తున్నట్లు నమ్మకంగా చెప్పడంతో పట్టుకోమని బ్యాగుని ఇచ్చానని, మధ్యలో దిగిపోవడంతో అనుమానం వచ్చి బ్యాగును పరిశీలించగా రూ. 8.50లక్షల విలువైన రెండువేల రూపాయల నోట్ల కట్టలు లేవని, రూ.85 వేల విలువైన వంద నోట్ల కట్టలను వదిలివెళ్లారని తెలిపాడు. బ్యాగులోని నగదును సదరు అపరిచిత మహిళలు చోరీ చేశారని సదరు వ్యాపారి లబోదిబోమంటూ వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. నిందితురాళ్ల ఆచూకీ కనుగొనేందుకు సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి బస్సులో వచ్చిన వ్యాపారి అజాగ్రత్తగా ఆటోలో ప్రయాణించడం.. రూ. 9.35 లక్షల నగదు ఉన్న బ్యాగును అపరిచిత మహిళకు ఇవ్వడం.. పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ కేసును ఛేదించే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐ రామకృష్ణారెడ్డి కుటుంబానికి ఆసరా ఏదీ?

● ప్రభుత్వ సహకారం దక్కలేదు ● న్యాయం జరగలేదు ● ఆవేదనలో కుటుంబం



కుమారుడితో రామకృష్ణారెడ్డి (ఫైల్ ఫొటో)

మఠంపల్లిరూరల్: ఎవరికైనా ఆపద వచ్చినా, అన్యాయం జరిగినా మొదట ఆశ్రయించేది పోలీసులనే. శాంతి భద్రతలను పర్యవేక్షణ చేస్తూ ఆత్మహత్యకు పాల్పడిన ఎస్ఐ కుటుంబానికే న్యాయం జరగలేదు. ఏడాదైనా ఆ కుటుంబానికి ప్రభుత్వం ఎటువంటి ఆసరా ఇవ్వ లేకపోయింది.

మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి కుకునూరుపల్లిలో ఎస్ఐగా పనిచేస్తూ గత ఏడాది రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపిన విషయం అందరికీ తెలిసిందే. ఉన్నతాధికారుల ఒత్తిడితోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయిన ఎస్ఐ కుటుంబానికి నేటి వరకు ప్రభుత్వం సాయం అందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2009లో ఎస్ఐగా ఎంపికై కుక్కునూర్‌పల్లి స్టేషన్‌లో పనిచేస్తూ ఉన్నతాధికారుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామకృష్ణారెడ్డికి భార్య ధనలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పరమైన విషయాలతో అతడి మానసిక స్థితి సరిగా లేక ఆత్మహత్యకు పాల్పడారని ప్రభుత్వానికి అధికారులు నివేదిక పంపారు. ఈ నివేదికకు వ్యతిరేకంగా పలువురు ఆందోళన చేసి న్యాయం చేయాలని రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు కోర్టును ఆశ్రయించారు. తుది తీర్పు రావాల్సి ఉంది.

పరిహారం అందలేదు..

అధికారుల ఒత్తిడి ఆయనను కుంగదీసింది. ఆయన ఆత్మ హత్య మా కుటుంబానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. నా భర్త మృతిపై అనుమానం ఉందని పోలీసు ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదించాం. అయినా ఫ లితం లేకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాం. ఇప్పటికీ పరిహారం అందలేదు. న్యాయం జరగలేదు.

●ధనలక్ష్మి, ఎస్ఐ రామకృష్ణారెడ్డి సతీమణి

అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

● ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

మునుగోడు: మునుగోడు శివారులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామ పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాజు, మునుగోడుకు చెందిన రేవెళ్లి రవిలు మునుగోడు నుంచి చీకటిమామిడి వైపు ద్విచక్ర వాహనంపై వెళుతూ అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి బాధితులు కుటుంబసభ్యుల సహాయంతో వైద్యం నిమిత్తం ప్రైవేటు వాహనంలో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం విషయమై ఫిర్యాదు అందలేదని మునుగోడు పోలీసులు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ



కొండల్‌రెడ్డి

మర్రిగూడ: శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని మర్రిగూడ నూతన ఎస్ఐ కె. కొండల్‌రెడ్డి అన్నారు. గురువారం మర్రిగూడ మండల పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకోసం కృషి చేస్తానని, ఎవరైనా బాధితులు వారి సమస్యలు ఉంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు చేసినట్లయితే వారి సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం.. సమస్యలే నిత్యం

● సమస్యల నిలయంగా ప్రభుత్వ పాఠశాలలు ● కంపుకొడుతున్న మూత్రశాలలు ● విద్యార్థులకు ఫ్లోరైడ్ నీరే దిక్కు ● పరిష్కారం చూపని అధికారులు



నీటి సౌకర్యం లేక మూత్రశాలల దుస్థితి



నిరుపయోగంగా నీటి ట్యాంకు

నాంపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కరువై విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాంపల్లి మండలంలో 33 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత, 3 ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల ఉన్నాయి. వీటిలో దాదాపు 3,250 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2012 జూలై 6న అప్పటి శాసన సభాపతి నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేల బృందం పర్యటన అనంతరం 17 పాఠశాలల్లో కృష్ణా జలాల కోసం నీటి ట్యాంకులు నిర్మించినా నీటిని సరఫరా చేయడంలో అధికారులు విఫలయ్యారు. ప్రస్తుతం 30 పాఠశాలల్లో కృష్ణా జలాలు సరఫరా కావడంలేదు. దీంతో విద్యార్థులు ఫ్లోరైడ్ నీటినే తాగుతున్నారు. కొన్ని చోట్ల విద్యార్థులు ఇంటి నుంచి నీటిని తెచ్చుకొని తాగుతున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు దూర ప్రాంతాల నుంచి నీటిని తీసుకొచ్చి వంట చేస్తున్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, ఆదర్శ పాఠశాల విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని 29 పాఠశాలల్లో స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించినా నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్నాయి. తద్వారా విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ. లక్షలు వెచ్చించి 21 పాఠశాలల్లో వంట గదులు నిర్మించారు. ఇరుకైన గదుల్లో వంట చేయలేక ఇరుకు గదులను కాస్త సరుకు గదులుగా ఉపయోగిస్తున్నారు. అన్ని పాఠశాలల్లో ఆరుబయట వంట చేయడంతో సమీప తరగతి గదులు పొగ చూరుతున్నాయి. వర్షం కురిస్తే చాలు కొన్ని పాఠశాలలు చెరువులను తలపిస్తున్నాయి. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సరస్వతీ నిలయాల్లో సమస్యలు పరిష్కరించి, విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం



మండలంలోని పాఠశాలలకు కృష్ణాజలాలు సరఫరా కావడం లేదు. మూత్రశాలలను పారిశుధ్య సిబ్బందిని నియమించి శుభ్ర పరుస్తున్నా నీటి వసతి లేని కారణంగా ఇబ్బందులు కలుగుతున్నాయి. వంటగదులు ఇరుకుగా ఉండటంతో గదుల్లో వంట చేయడం అసౌకర్యంగా ఉంది. దీంతో ఏజెన్సీ నిర్వాహకులు ఆరుబయటే వంటలు చేస్తున్నారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించాం.

- గురువారావు, ఎంఈవో, నాంపల్లి

భక్తి శ్రద్ధలతో బోనాలు

మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి, వట్టిపల్లి, మేటి చందాపురం, మర్రిగూడ మండల కేంద్రాల్లో గ్రామదేవత ముత్యాలమ్మకు గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గ్యార నర్సమ్మ, ఎంపీటీసీ మారెగోని వెంకటయ్య, సర్పంచ్‌లు పాన నగేష్, ఎడ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సర్వే నేటి నుంచి

నాంపల్లి: రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రైతు సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్ గురువారం తెలిపారు. మొదటి విడత గా బండతిమ్మాపురం పంచాయతీ పకీరోపురం గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రైతులు తమ భూములకు సంబంధించిన పాస్‌పుస్తకాలు, డాక్యుమెంట్లు రెవెన్యూ అధికారులకు చూపించి సహకరించాల్సిందిగా కోరారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న పద్మ

మునుగోడు రూరల్: రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఏవో సీహెచ్ పద్మ తెలిపారు. మండలంలోని పులిపలుపుల తదితర గ్రామాల్లో ఆమె వ్యవసాయక్షేత్రాలను పరిశీలించారు.

మొక్కల పంపిణీ

మునుగోడు రూరల్: మండలంలోని రత్నపల్లి గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు గ్రామసర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ మామిడి మొక్కలను అంద జేశారు.

పట్టా పాస్‌బుక్‌ల్లో తప్పులు సవరించుకోవాలి



ఇంటింటి సర్వే చేస్తున్న తహసీల్దార్

మర్రిగూడ: రెవెన్యూ పట్టాపాస్ పుస్తకాల్లో పేర్లు తప్పులు ఉన్నచో రైతులు సవరణ చేసుకోవాలని మర్రిగూడ తహసీల్దార్ డి. అంబేద్కర్ అన్నారు. గురువారం మండలంలోని మేటిచందాపురం (కొట్టాల) గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఇంటింటికి తిరిగి రైతుల దగ్గర ఉన్న రెవెన్యూ పట్టాపాస్ బుక్‌లను పరిశీలించి పేర్లను సవరించారు. రైతులకు భూ సమస్యలు ఉన్నచో రెవెన్యూ సిబ్బందితో సవరణ చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట జడ్పీటీసీ మేతరి యాదయ్య, వీఆర్వోలు మహేందర్, రమేష్, గ్రామ సర్పంచ్ గంట సరిత కృష్ణ తదితరులు ఉన్నారు.

రుణాలు సకాలంలో అందించాలి: లీడ్‌బ్యాంక్ మేనేజర్



సమావేశంలో మాట్లాడుతున్న లీడ్‌బ్యాంక్ మేనేజర్

నాంపల్లి: ప్రభుత్వం అందించే రుణాలు అర్హులకు సకాలంలో అంద జేయాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ డి.సూర్యం సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్సిడీపై రుణాలు అందించాలన్న ఉద్దేశంతో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. బ్యాంకర్లు, అధికారులు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. నిరుపేదల కోసం ప్రభుత్వం జీరో బ్యాలెన్స్ ఖాతా తెరిచే అవకాశం కల్పించిందని, బ్యాంకర్లు ఖాతాదారులను నగదు బ్యాలెన్స్ కోసం ఇబ్బందులకు గురిచేయకుండా ఖాతాలు తెరిపించాలన్నారు. రైతులకు పంటరుణాలు అందించడంలో బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. ఆయా మండలాల్లోని బ్యాంకు మేనేజర్లు తమ బ్యాంకు పరిధిలోకి వచ్చే గ్రామాలను గుర్తించి బ్యాంకింగ్ సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో నాంపల్లి, గుర్రంపోడు, మర్రిగూడ, చింతపల్లి ఎంపీడీవోలు టి.హన్మంతుప్రసాద్, జి.పులమ్మ, పీవీఎస్ ఆర్‌కే శర్మ, ఆర్.మమతాబాయి, డీఆర్‌డీఏ డీపీఎం ఆర్.రామకృష్ణ, ఎఫ్ఎల్‌సీసీ పి.జేమ్స్, నాంపల్లి ఎస్‌బీఐ మేనేజర్ రోహిత్ కుమార్, ఆయా మండలాల బ్యాంకు మేనేజర్లు, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు విస్మరించిన ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

నాంపల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి, సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంభం కృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరువుతో అల్లాడుతున్న రైతులకు రుణమాఫీ హామీతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రైతులను పూర్తిగా విస్మరించాడన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాక రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, 2019లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేర్లకంటి జంగయ్య, మీనారెడ్డి, ఈద శేఖర్, పెద్దిరెడ్డి మోహన్‌రెడ్డి, నాంపల్లి హనుమంతు, పెద్దిరెడ్డి మోహన్‌రెడి, ఎడుళ్ల రాములు, బి.సుదర్శనాచారి, పి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధులపై అవగాహన ఉండాలి



విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

నాంపల్లి: ప్రాణాంతక వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి వినోద్‌రెడ్డి అన్నారు. గురువారం నాంపల్లి జెడ్పీహెచ్ఎస్, మేళ్లవాయి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మీజిల్స్(తట్టు), రూబెల్లా టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన బాల బాలికలందరికీ ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశం, హెచ్ఎం బి.శ్రీనివాసాచారి, ఎస్ఎంసీ చైర్మెన్ ఎడుళ్ల రాములు, ఏఎన్ఎం పుష్ప, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు ప్రాణాంతక వ్యాధులు రాకుండ తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌లు వేయించాలని ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ సుమన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్‌లు వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బిక్షమయ్య, కైరుద్దిన్, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వెంకటేష్, అరుణ పాల్గొన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

అమృత్ పథకం పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్

నల్లగొండ అర్బన్ : పట్టణాభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన అమృత్ పథకం కింద అమలవుతున్న పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అధికారులను ఆదేశించారు. గురువారం మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మునిసిపాలిటీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. మునిసిపాలిటీలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు కాలనీల్లో చెత్త సేకరణ చేపట్టాలన్నారు. తాగునీరు సరఫరా సక్రమంగా సరఫరా చేయాలని, సంబంధిత అధికారులకు, పట్టణంలో పలు చోట్ల విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని, చెయ్యి ఎత్తితే అందేట్లు ఉన్నాయని, తక్షణమే విద్యుత్ సిబ్బంది వాటిని సరి చేయాలని ఆదేశించారు. అమృత్ పథకం కింద అమలయ్యే పనుల వివరాలన్నింటినీ తెలుగులో తయారు చేసి కౌన్సిలర్లకు కాపీలు అందించాలని సూచించారు. మునిసిపాలిటీ సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించి అమలవుతున్న వివిధ పనులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. మునిసిపాలిటీ పరిధిలో విలీన గ్రామాల్లో కూడా తాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యం లాంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన పన్నులను సకాలంలో వసూలు చేయాలన్నారు. మునిసిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి మాట్లాడుతూ మునిసిపాలిటీలో శానిటేషన్ వర్కర్లు చాలా తక్కువగా ఉన్నారని, అందువల్ల శానిటేషన్‌కు కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. వివిధ పన్నుల వసూళ్ళకు సిబ్బంది సరిపడినంత లేక సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రకాశంబజార్‌లోని షాపులను బహిరంగ వేలం ద్వారా కేటాయించాలని నిర్ణయించామన్నారు.


మునిసిపల్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మునిసిపాలిటీలోని పలు విభాగాల్లో సిబ్బంది కొరత వేధిస్తోందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. సిబ్బంది కొరత వల్ల అభివృద్ధి పనులు కుంటు పడ్డాయని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, పారిశుధ్య సమస్య, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ నిర్వహణ పనులు సిబ్బంది లేకపోవటంతో కుంటు పడుతున్నాయన్నారు. మునిసిపాలిటీ అస్తవ్యస్తంగా మారిందని, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మునిసిపాలిటీ మారిందని, అన్ని స్థాయిల్లో మునిసిపాలిటీని ప్రక్షాళన చేయాల్సిన అవసరమెంతైనా ఉందని ఈ సందర్భంగా పలువురు బీజేపీ కౌన్సిలర్లు బాహాటంగా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. మునిసిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్‌కు వినతి పత్రం కూడా సమర్పించారు. మునిసిపల్ ఫ్లోర్ లీడర్ నూకల వెంకట్‌నారాయణ రెడ్డి, 39వ వార్డ్ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డిలు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, విలీన గ్రామపంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు, వర్షం నీటిని కాలువల్లో కలిపే విధంగా వరద కాలువల నిర్మాణం చేపట్టాలని, ప్రధాన రోడ్ల వెంట ఫుట్‌పాత్‌లు నిర్మించాలని, పలుచోట్ల పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని, నివాసాలపై నుంచి విద్యుత్ వైర్లను తొలగించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతేగాకుండా పట్టణంలో అన్ని హంగులతో వేయి మంది కూర్చునే విధంగా అధునాతన పద్ధతుల్లో ఆడిటోరియం నిర్మాణం చేపట్టాలని, రైతుల కోసం రైతు భవన్ నిర్మించాలని కోరారు. యూత్ హాస్టల్ ఏర్పాటు, నాగార్జునసాగర్‌కు తరలించిన బాలభవన్‌ను తిరిగి జిల్లా కేంద్రానికి మార్చాలని కోరారు. మునిసిపాలిటీ పాలన అస్తవ్యస్తంగా తయారైందని, మంచి ప్రణాళికలు రూపొందించి మునిసిపాలిటీని గాడిన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్, ఆర్డీవో వెంకటాచారి, మునిసిపల్ ఈఈలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల నవీకరణతో సమస్యలు పరిష్కారం

తహసీల్దార్ లాల్‌బహదూర్ శాస్త్రి

మాడ్గులపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ రికార్డుల నవీకరణతో గ్రామాల్లో భూమి తగాదాలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు. గురువారం మండలంలోని జగలాపురం గ్రామంలో ల్యాండ్ క్యురిఫికేషన్‌లో భాగంగా ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతులు భూ వివరాలను సరిచేసుకోవడానికి తమ దగ్గర ఉన్న రెవెన్యూ రికార్డులను తీసుకొచ్చి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమ్మా బోనమే.. తల్లి బోనమే

నల్లగొండ టౌన్ : పట్టణంలోని గొల్లగూడలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా బయలుదేరి మహిళలు, చిన్నారులు సాంప్రదాయకంగా బోనమెత్తుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కత్తుల తులసీదాస్, ప్రధాన కార్యదర్శి కత్తుల సైదులు, ఉపాధ్యక్షులు కత్తుల ఎల్లయ్య, లింగస్వామి, కార్యదర్శులు దుర్గాప్రసాద్, రాములు, కోశాధికారి పూర్ణానందం, ప్రచార కార్యదర్శులు కత్తుల యాదగిరి, రవికుమార్, నేతాజీ, ముఖ్య సలహాదారులు జోగయ్య, యాదయ్య, ఎల్లేశం, కృష్ణయ్య, రాజరత్నం, కోటయ్య, అంజయ్య, పాపయ్య, గౌరవాధ్యక్షుడు మారయ్య పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని దోరెపల్లి, కనగల్, పగిడిమర్రి, తేలకంటిగూడెం, పొనుగోడు, తిమ్మాజీగూడెం, లచ్చుగూడెం, రామచంద్రాపురం తదితర గ్రామాల్లో చివరి రోజున గురువారం శ్రావణమాస బోనాలను ఘనంగా తీసారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకుని గ్రామ బొడ్రాయి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బోనమెత్తిన గ్రామాలు....


నల్లగొండలోని 29వార్డులో..


కనగల్‌లో...




కనగల్‌లో...


నల్లగొండలోని 29వార్డులో..


నల్లగొండలో...

నీటి సమాచారం

ఉదయం: ఆర్‌పి రోడ్, పెద్దబండ, దారుషఫా కాలనీ, మిర్యాలగూడ రోడ్, బొట్టుగూడ, గొల్లగూడ, అలకాపురి కాలనీ, గరుడాద్రి కాలనీ, జామ మసీదు, మునుగోడు రోడ్ హౌజింగ్ బోర్డ్ కాలనీ, అక్కచల్మ, ఏసురత్నం ఏరియా, శ్రీనివాస కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ.

సాయంత్రం: పద్మావతి కాలనీ, ఆర్టీసీ కాలనీ, శివరాం నగర్, వెంకటసాయి గార్డెన్, దారుషఫా కాలనీ, అన్సారి కాలనీ, బషీర్‌భాగ్ చౌరస్తా.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 40, సొరకాయ 40, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 60, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 40, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 25.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684),
ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు.
08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

నటరాజ్- జయ జానకి నాయక
పీవీఎన్ - నేనే రాజు నేనే మంత్రి
తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - లై

(రామగిరి)

ఆంధ్రజ్యోతి
dvk.abn
@gmail.com
5
దేవరకొండ
నల్లగొండ ● శుక్రవారం 18 ఆగస్టు 2017
దేవరకొండ | పీఏ.పల్లి | చింతపల్లి | డిండి | చందంపేట | నేరేడుగొమ్ము | కొండమల్లేపల్లి

మాడా రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

దేవరకొండ టౌన్ : దేవరకొండ మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఆవాసాల్లో ఎస్టీ తెగలకు సంబంధించిన నిరుద్యోగ యువతీ, యువకులు సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయస్సుగల యువతీ, యువకులు కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, ఫొటో, విద్యార్హతలు, వికలాంగులకు సంబంధించిన ధృవపత్రాలు, రవాణా వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జీ కలిగి ఉండాలని సూచించారు. ఆన్‌లైన్లలో దరఖాస్తులు చేసుకున్న ధృవపత్రాలు వచ్చేనెల 15 వరకు కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

ఎండుతున్న మెట్టపైర్లు

● కరుణించని వరుణుడు ● అలుముకుంటున్న కరువు ఛాయలు


నీరులేక వాడుపట్టిన పత్తిచేను

డిండి : డిండి మండలంలో కరువు ఛాయలు అలుముకుంటున్నాయి. నెలరోజులకుపైగా వర్షాలు కురవకపోవడంతో సాగుచేసిన మెట్టపంటలు పత్తి, కంది, జొన్నపైర్లు ఎండిపోతున్నాయి. పచ్చని పైర్లను చూసి సంబరపడిన రైతు ఆశలపై నీళ్లుచల్లినట్లయింది. మునుపెన్నడులేని విధంగా ఈసారి మండలంలో రైతులు విస్తారంగా పత్తిపంటలు సాగుచేశారు. సుమారు 21 వేలకు పైగా ఎకరాలలో ఈ ఖరీఫ్‌లో పత్తిపంట సాగుచేశారు. ఖరీఫ్ ఆరంభంలో సకాలంలో వర్షాలు కురవడంతో ఈ ఏడాది పంటలు ఎంతో ఆశాజనకంగా ఉన్నాయి. గత సంవత్సరం కంది సాగుచేసి గిట్టుబాటు ధరలేకపోవడంతో నష్టపోయిన రైతులు ఈ ఖరీఫ్‌లో పత్తిపంట సాగువైపు మొగ్గుచూపారు. కాగా పూత, పిందె దశలో ఉన్న మెట్ట పంటలపై వరుణుడు కరుణించకపోవడంతో రైతులు కంటతడిపెడుతున్నారు. కేవలం ఆగస్టు నెలలో 26 మిల్లీమీటర్ల వర్షాపాతం మాత్రమే నమోదైంది. దీంతో పత్తిపైర్లు వాడుపట్టి పూడ రాలిపోతుంది. వరుసగా మూడేళ్ళుగా కరువు ఛాయలు అలుముకోవడంతో ఈ ఏడాదైన అధిక దిగుబడులు వచ్చి అప్పులు తీరుతాయనుకున్న రైతులకు నిరాశే మిగిలింది. పూత, పిందె దశలో ఉన్న పైర్లపై వర్షాలు కురవకపోవడంతో దిగుబడి తగ్గి భారీగా నష్టాలు వాటిల్లుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. బోర్లలో ఉన్న కొద్ది నీటిని చూసి పోసిన వరినార్లు ఎండిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ఎండిన వరినారుమడి

పెట్టుబడి ఎల్లేటట్లు లేదు



ఐదు ఎకరాలలో పత్తి పంట సాగుచేశాను. సుమారు రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టాను. వర్షాలు లేక పత్తి పంట వాడుపట్టిపోయింది. పిందె, పూత రాలిపోతుంది.

- బద్యా, రైతు, కాల్యతండా, డిండి

నారుమళ్లు ఎండిపోయాయి



వ్యవసాయ బోర్లలో ఉన్న కొద్దినీళ్ళను చూసి వరినారు పోశాము. వర్షాలుపడక నారుమళ్ళు ఎండిపోయాయి. వానలు లేక బోర్లు అడుగంటాయి. కంది, పత్తి పైర్లు ఎండిపోయాయి.

- సపావతు కృష్ణ, జేత్యాతండా.

ఇంటర్వ్యూ



అటవీ సంపదను
తరలిస్తే కఠినచర్యలు

కె.సర్వేశ్వర్, ఫారెస్ట్ రేంజర్

ఆంధ్రజ్యోతి : అటవీ సంపదపై ఎలాంటి నిఘా ఏర్పాటు చేశారు?

అటవీ అధికారి : అటవీ సంపద పక్కదారిపట్టకుండా బీట్ ఆఫీసర్లతో నిత్యం తనిఖీలు చేపడుతున్నాం. అటవీ సంపదను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి : కలప అక్రమ రవాణాదారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అటవీ అధికారి : చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు వ్యాపించి ఉన్న అటవీ ప్రాంతంలో కలప రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాం. కలప రవాణా చేస్తే అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం.

ఆంధ్రజ్యోతి : వన్యప్రాణుల రక్షణ పరిస్థితి ఏలా ఉంది?

అటవీ అధికారి : అటవి ప్రాంతంలో వన్యప్రాణుల వేటను పూర్తిగా నిషేధించడం జరిగింది. వన్యప్రాణుల వేట తగ్గిపోయింది.

- దేవరకొండ టౌన్

నల్లగొండలో అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక

దేవరకొండ టౌన్ : నల్లగొండలోని మేకల అభినవ స్టేడియంలో ఈనెల 19న అండర్-19 అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐ. బిక్కూనాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడాకారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు బోనాఫైడ్ పత్రం తీసుకొని ఉదయం 10 గంటల వరకు స్టేడియంలో హాజరుకావాలని కోరారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - లై
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 12 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు పెద్దవూర మండలంలో శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

కమలేష్ చంద్ర సిఫార్సులను అమలు చేయాలి

దేవరకొండ టౌన్: కమలేష్ చంద్ర సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ గ్రామీణ డాక్ సేవక్‌లు గురువారం దేవరకొండ పట్టణంలోని తపాల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి జీడీఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కరించి జీడీఎస్‌లను కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధిహామీ చెల్లింపులు, పించన్‌లు ఆగిపోయాయని సత్వరమే ప్రభుత్వం జోక్యం చేసుకొని జీడీఎస్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రెండో రోజు సమ్మెలో జీడీఎస్ నాయకులు దామోదర్‌రెడ్డి, ఎల్.దామోదర్‌రెడ్డి, జంగన్న, వెంకటనారాయణ, ఘని, చంద్రశేఖర్‌శర్మ, రంజాన్ అలీ, వెంకటయ్య, జయరాం, గిరిప్రసాద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


సమ్మెలో పాల్గొన్న జీడీఎస్ ఉద్యోగులు

రెవెన్యూ అధికారులు సమయపాలన పాటించాలి


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : రెవెన్యూ అధికారుల సమయపాలన పాటించాలని, విధులు సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తు బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పీఏపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు ఎర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో రెవెన్యూ పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు యుగేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కర్నాకర్, సైదులు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతం పేరుతో జరిగే దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

దేవరకొండ టౌన్ : దేశంలో మతంపేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ స్టూడెంట్ ఫోరం సోషల్ జస్టీస్ రాష్ట్ర కన్వీనర్ అశోక్ యాదవ్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో వివిధ విద్యార్థి సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో జాతిపేరుతో జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలని, మతం పేరుతో విభజించే విద్యార్థి, యువత ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. సమావేశంలో దర్శనం విష్ణు, నరేష్, శ్రీకాంత్, ఎల్లేష్, విజయ్‌కుమార్, మల్లేష్, రాజు, సురేష్‌నాయక్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

వినాయక ఉత్సవాలకు పోలీస్ అనుమతి పొందాలి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పేందుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని కొండమల్లేపల్లి ఎస్ఐ శంకర్‌రెడ్డి కోరారు. అన్నిగ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం సాయంత్రం 4గంటలకు కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌లో జరిగే సమావేశానికి హాజరుకావాలని కోరారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగించాలి

దేవరకొండ టౌన్ : ఏపీ మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి మండలి నుంచి తొలగించాలని దేవరకొండ గిరిజన సంఘాల జేఏసీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి ఎస్సీ, ఎస్టీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతగల నాయకులు ఎస్సీ, ఎస్టీలను కించపరిచే విధంగా మాట్లాడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా వాక్యలు చేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. మంత్రి క్షమాపణ చెప్పకుంటే ఎస్సీ, ఎస్టీ నాయకులు అడ్డుకోవాలని కోరారు.

కేంద్రప్రభుత్వానికి రూపన్ నివేదిక

దేవరకొండ టౌన్ : వేముల రోహిత్ మృతిపై రూపన్‌వాల ఇచ్చిన నివేదిక తప్పుడు నివేదిక అని దళిత యువజన ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ ఎర్ర కృష్ణ ఆరోపించారు. గురువారం దళిత యువజన ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో దేవరకొండలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూపన్‌వాల కమిషన్ కేంద్రప్రభుత్వానికి మద్దతుగా రోహిత్ వేముల మృతిపై తప్పుడు ప్రకటన వెల్లడించిందని, నివేదిక బూటకమన్నారు. హెచ్‌సీయూలో జరిగిన సంఘటనపై కేంద్ర మంత్రులు వీసీ అప్పారావు బర్తరఫ్ చేయాలని అన్నారు. రూపన్‌వాల కమిటీని ఉపసంహరించుకునేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు నగేష్, సాగర్, మురళీకృష్ణ, రాజేష్, నరేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్ : నల్లగొండ మండలం ముశంపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఆ సంఘం కమ్యూనిటీ హాల్లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సంఘంఅధ్యక్షుడిగా వంగూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా జిల్లా మహేందర్, ఇరుగు శంకర్, ప్రదాన కార్యదర్శిగా రెమిడాల వెంకన్న, సహాయ కార్యదర్శులుగా ఆదిమళ్ళ శివకుమార్, మేకల శంకర్, కోశాధికారిగా ఆదిమళ్ల మహేష్, ప్రచార కార్యదర్శులుగా ఇరుగు సందీప్, ఆలంపల్లి శ్యాంసుందర్, సాంస్కృతిక, క్రీడా కార్యదర్శులుగా ఇరుగు పూర్ణశంకర్, మేకల శశిధర్, గౌరవాధ్యక్షుడిగా పుట్టల బాలకృష్ణ, సలహాదారుగా ఇరుగు లక్ష్మణ్ ఎన్నికయ్యారు.

జమియత్ ఉల్మా హింద్ బహిరంగ సభ నేడు

నల్లగొండ కల్చరల్ : జమియత్ ఉల్మా హింద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 7గంటలకు క్లాక్ టవర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఎహ్‌సానుద్దీన్ ఖాస్మి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభలో దేశ స్వాతంత్ర్య సంగ్రామం - స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు అనే అంశంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, మౌలానా రాషిద్ సాహెబ్ హాజరవుతున్నారని తెలిపారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రంజిత్

నల్లగొండ టౌన్ : ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేతావత్ రంజిత్ నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టెల శివకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రంజిత్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

మాడ్గులపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పథకాలు కూడా తద్వారా లభిస్తాయని కుక్కడం గ్రామ సర్పంచ్ మునగాల అలివేలు అన్నారు. గురువారం మండల పరిధిలోని గంద్రవానిగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇపియాజ్, సుదర్శన్‌రెడ్డి, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ లావణ్య, రత్నకుమారి పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్య మనుగడకు కట్టుబడిఉండాలి'

నల్లగొండ టౌన్ : ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని అభివృద్ధి భారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. గురువారం పార్టీ సమావేశంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకునేందుకు ఓటర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశంలో బొల్లమల్ల నర్సింగరావు, బొల్లమల్ల గీత, హరిబాబు పాల్గొన్నారు.

వామ్మో కరెంటు..!

- 20 రోజులుగా ఇళ్లకు కరెంటు షాక్
- పలువురికి గాయాలు
- ఆందోళనలో గంగన్నపాలెం గ్రామం



ఎర్త్ సమస్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

తిప్పర్తి : గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించటంలో, ప్రమాదాలను నివారించటంలో క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది విఫలమవుతున్నారు. ప్రదానంగా ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య, ఇళ్ల మీద నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలను తొలగించటంలో విద్యుత్ అధికారులు అలసత్వం వహిస్తోండటంతో తరచూ ప్రజలు ప్రమాదాల బారిన పడి మృతి చెందుతున్నారు. మండలంలోని గతంలో జొన్నగడ్డలగూడెం, వెంకటాద్రిపాలెం, మామిడాల, తిప్పర్తిలలో కొంతమంది విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. అయినప్పటికీ అధికారుల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించటం లేదు. మండలంలోని గంగన్నపాలెంలో 20రోజులుగా ఇళ్లకు షాక్ వస్తుంది. ఇంటి గోడలకు, ఇంట్లో ఉన్న బిందెలకు, స్టీలు సామాన్లకు, ఇంటి పైకప్పులకు, ఇంట్లో ఉన్న దండెం తీగలకు విద్యుత్ సరఫరా అవుతుంది. మొబైల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టేటప్పుడు షాక్ అధికంగా ఉంటోంది. తవిటి జానయ్య, మర్రి మహేష్, గుండెబోయిన భిక్షం విద్యుదాఘాతంతో గాయాలయ్యాయి.

ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతోనే..

గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ లేకపోవటంతో ఇళ్లకు షాక్ వస్తుంది. వర్షం వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా ఎక్కువ అవుతుండటంతో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. గ్రామస్థులు సంబంధిత విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదని, కనీసం ఫోను కూడా ఎత్తటం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఎప్పుడు ఏం జరుగుతుందో..?



20 రోజులుగా ఇళ్లకు, వస్తువులకు విద్యుత్ షాక్ వస్తుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నాం. వర్షం కురిసినపుడు ఇళ్ళకు సరఫరా అయ్యే కరెంటు తీగలను తీసివేయాల్సిన దుస్థితి. దీనిపై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి

-కేశబోయిన జానకమ్మ, గంగన్నపాలెం

నా దృష్టికి రాలేదు

గంగన్నపాలెంలో ఇళ్లకు విద్యుత్ షాక్ వస్తుందనే విషయం నా దృష్టికి రాలేదు. గ్రామస్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. గ్రామానికి వెళ్లి సమస్యను తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తాం.

-చంద్రశేఖర్, విద్యుత్ ఏఈ తిప్పర్తి

ఆత్మరక్షణ కోసం...



నల్లగొండ: విచిత్ర ద్విచక్రవాహనంపై వెళుతున్న ఈ వ్యక్తి పేరు జి. విజయస్ రెడ్డి, స్వస్థలం జనగాం జిల్లా రఘునాథ్‌పల్లి ప్రస్తుతం సూర్యాపేట. భూగర్భ భోగోళిక, అడవులు, గుట్టలపై డిల్లికి చెందిన జియో ఇండియా కంపెనీ తరపున మూడు సంవత్సరాలుగా సర్వే చేస్తున్నాడు. సర్వే నిమిత్తం భద్రాచలం, వరంగల్, ములుగు, గోదావరి ఖనిలోని అడవుల్లో సర్వే చేస్తుంటాడు. అడవిలోని క్రూర మృగాల బారిన పడకుండా తన ద్విచక్రవాహనాన్ని రూ. 20వేలు వెచ్చించి ఈ విధంగా తయారు చేసుకున్నాడు. లైసెన్స్ రెన్యూవల్ కోసం నల్లగొండకు వచ్చాడు.



భక్తులతో కిటకిటలాడిన ఎల్లమ్మ ఆలయం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో కుంకుమ, అభిషేక పూజలను నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నాగ పడిగలకు మొక్కుకున్నారు. పలువురు మహిళలు బోనాలతో తరలి వచ్చి ఇష్ట దైవానికి నైవేద్యం సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్ రూబెల్లా వ్యాధుల నిర్మూలనకు సహకరించాలి

తిప్పర్తి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనిసెఫ్ సహకారంతో చిన్నపిల్లలకు వచ్చే మీజిల్స్ రూబెల్లా వ్యాధుల శాశ్వత నిర్మూలనకు కృషి చేస్తున్నాయని, దీనికి అందరూ సహకరించాలని జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులుగౌడ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పిల్లలందరికి వ్యాక్సిన్లను వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పందిరి వెంకటేశ్వరమూర్తి, సర్పంచ్ మోష, ఎంపీటీసీ అంజి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాడ్గులపల్లి : ప్రతి ఒక్కరూ 9నెలల నుంచి 12 ఏళ్ల పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు తప్పకుండా వేయించాలని వైద్యాధికారి మస్తక్ అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని పాములపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో ఆమర విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు ప్రాణాంతకమైందని, పిల్లలకు అంగ వైకల్యం వచ్చే ప్రమాదముందన్నారు. దీని నివారణ కోసం ప్రజలందరూ సహకరించి పిల్లలకు తట్టు టీకాలు వేయించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల పద్మ వీరమల్లు, పీహెచ్‌సీ వైద్యులు శ్రవణ్, ప్రదీప్, విద్యా కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రభాకర్, సూపర్‌వైజర్ ఫయాజ్, జీనల్, జ్యోతి, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మంగ్తా నాయక్, శ్రీనివాస్, జాన్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.



తిప్పర్తిలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం



మాడ్గులపల్లిలో..

కనగల్: ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడుకోవాలని ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య కోరారు. గురువారం కనగల్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ సెప్టెంబర్ 25 వరకు పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది పిల్లలకు టీకా మందులను వేస్తారని వివరించారు. కార్యక్రమంలో తహసీలార్ కృష్ణయ్య, ఎంఈవో యాదగిరి, పీహెచ్‌సీ డాక్టర్ ప్రజ్ఞారెడ్డి, ఎంపీటీసీ సునితా కృష్ణయ్య, కోఆప్షన్ హపీజుద్దీన్, సర్పంచ్ పందుల గోపాల్, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు వైద్య సిబ్బంది చిత్రం శంకర్ ఉన్నారు.

రైల్వే ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలి: ఎంపీ

మిర్యాలగూడ: రైల్వే ప్రయాణీకులకు అన్ని సౌకర్యాలు మెరుగుపరచాలని కోరుతూ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల వద్ద లైట్లు సక్రమంగా వెలుగక పోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్టేషన్ మీదుగా వెళ్లే రైళ్లు అతి స్వల్ప సమయం స్టేషన్‌లో ఆగుతాయని ఈ సమయంలో వెలుతురు సక్రమంగా లేకపోవడంతో ప్రయాణీకులు బోగీలను ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా రైల్వేస్టేషన్‌కు సమీపంలోని గూడ్స్ స్టేషన్‌కు వెళ్లే రహదారి గుంతలమయంగా మారిందన్నారు. సాగర్‌రోడ్డు నుంచి గూడ్స్ స్టేషన్ వరకు రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరారు. పారిశ్రామిక రంగంలో ప్రఖ్యాతి గాంచిన మిర్యాలగూడ స్టేషన్‌కు దేశనలుమూలలనుంచి గూడ్స్ రవాణా అవుతుందన్నారు. రైల్వేస్టేషన్‌లో లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు గూడ్స్‌స్టేషన్ రహదారికి మరమ్మతులు చేయించాలనిసౌత్ సెంట్రల్ రైల్వే డివిజినల్ మేనేజర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు.

ఈజీఎస్ పనులను పరిశీలించిన కేంద్ర ఆడిట్ బృందం



తాందార్‌పల్లిలో సీసీ రోడ్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

తిప్పర్తి : కేంద్ర ఆడిట్ బృందం జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను గురువారం గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం తిప్పర్తిలో మరుగుదొడ్లను, తాందార్‌పల్లిలో సీసీ రోడ్లు, ప్లాంటేషన్, ల్యాండ్ డెవలప్‌మెంట్ పనులను, పెద్దసూరారంలో సీసీ రోడ్లను, తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీడీ రవీందర్ రావు, ఎంపీడీవో మహేందర్ రెడ్డి, ఈసీ యాదగిరి పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

గొల్లగూడ : సన్ స్కిల్స్ సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సులు రెటిల్, ట్యాలీలలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నల్లగొండలోని సంస్థ డైరెక్టర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం నెంబర్లను 9912534534, 9121317304 సంప్రదించాల్సిందిగా కోరారు.

మీజిల్స్ రూబెల్లా వ్యాధులను నిర్మూలించాలి: కలెక్టర్

● ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎంపీ

నల్లగొండ అర్బన్ : బాల్య దశలో చిన్నారులకు వచ్చే మీజిల్స్ రూబెల్లా వ్యాధుల నివారణ కోసం బాల బాలికలందరికీ విధిగా ఎంఆర్ టీకాను వేయించాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం డైట్ పాఠశాలలో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ఎంపీ లాంఛనంగా ప్రారంభించారు, దేవరకొండ రోడ్ లోని సెయింట్ ఆల్ఫాన్సస్ హైస్కూల్‌లో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన బాల బాలికలందరికీ ఎంఆర్ టీకా వేయించాలని సిబ్బందికి సూచించారు. యునిసెఫ్ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీజిల్స్ రూబెల్లా వ్యాధులను దేశంలో శాశ్వతంగా నిర్మూలించటానికి దేశ వ్యాప్తంగా ఎంఆర్ టీకాలను ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. ఈ వ్యాధుల బారిన పడి ఏటా లక్షల మంది చిన్నారులు మృత్యువాతన పడుతున్నారని, ఈ టీకాతో భవిష్యత్‌లో చిన్నారుల ఈ వ్యాధి బాకిర పడకుండా ఉంటారన్నారు. ఎంఆర్ టీకా వేయించు కోవటంతో రోగ నిరోధక శక్తి పెరిగి బాల బాలికలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. నిర్దేశించిన ప్రకారం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సెప్టెంబర్ 23 వరకు ఎంఆర్ టీకా కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులందరికీ ఎంఆర్ టీకా వేయించాలని సూచించారు. ప్రజారోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అధునాతన వైద్య పరికరాలు, రోగులకు అవసరమైన మందులు, ఆస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించటం జరిగిందన్నారు. తల్లిదండ్రులు చిన్నారులకు విధిగా ఈ టీకాను వేయించాలని కోరారు. జిల్లాలో 4 లక్షల మంది బాల బాలికలకు ఎంఆర్ టీకా వేయనున్నట్లు డీఎంహెచ్‌వో భానుప్రసాద్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్‌ప్రకాష్, డీఐవో రామకృష్ణ, యునిసెఫ్ ప్రతినిధి సందీప్‌పాండే, అనూష, రఘుపతి, ఎం.శ్రీనివాస్‌రావు, బాలశౌరిరెడ్డి, లూర్థురెడ్డి టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నరసింహారెడ్డి, డీఈవో చంద్రమోహన్, డైట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిర్మల్ రెడ్డి, డీఐవో రామకృష్ణ, రెడ్‌క్రాస్ ఛైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు నేతి రఘుపతి, జిల్లా మాస్ మీడియా అధికారి బి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



డైట్ కళాశాలలో ఎంఆర్‌టీకా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ


మినీ లోకం



నువ్వే నిలువెత్తు బంగారానివి డియర్..
నీకు బంగారంతో పనేంటి..

మంచి మాట

ఒక ఎదురుదెబ్బ
తగిలినంత
మాత్రాన సాధించద
లుచుకున్న
ప్రయోజనం నుంచి
వెనుకంజ వేయవద్దు



● చాణిక్యుడు

కామినేని వై జంక్షన్ బ్లాక్‌స్పాట్‌కు రెడ్‌సిగ్నల్!

● బ్లాక్‌స్పాట్‌ను పరిశీలించిన ఎన్‌హెచ్‌ఏఐ భద్రతా బృందం
● పీయూపీ నిర్మాణం కోసం ప్రణాళిక
● ఎస్పీ, కలెక్టర్‌ల నివేదికతో కదలిక

నార్కట్‌పల్లి: నిత్యం ప్రమాదాలతో రక్తమోడుతూ 'ఎరు'పెక్కుతున్న వై జంక్షన్ వద్ద శాశ్వతంగా ప్రమాదాల నివారణ చర్యలకు 'పచ్చ'జెండా పడనుంది. 65వ నెంబర్ జాతీయ రహదారిపై మండల పరిధిలో అత్యంత ప్రమాదకరంగా మారిన కామినేని వై జంక్షన్‌కు త్వరలో రెడ్ సిగ్నల్ ఏర్పాటు చేయనున్నారు. జాతీయ రహదారి విస్తరణ పూర్తై రాకపోకలు ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు వందల సంఖ్యలో ఈ జంక్షన్ వద్ద ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో చాలా మంది బలయ్యారు. మానవ తప్పిదాలే ప్రమాదానికి కారణాలు అనుకున్నా, ఇక్కడ మాత్రం రోడ్డు నమూనాలో జరిగిన సాంకేతిక లోపమే ప్రమాదాలకు కారణమని సంబంధిత శాఖల అధికారులు దర్యాప్తులో తేలింది. దీంతో ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్ బ్రిడ్జీ నిర్మాణమే ప్రత్యామ్నాయ మార్గమని సూచిస్తూ జిల్లా కలెక్టర్, ఎస్పీలు జాతీయ రహదారుల సంస్థకు నివేదికలు ఇచ్చారు. దీంతో స్పందించిన ఎన్‌హెచ్‌ఏఐ రోడ్డు భద్రతా నిపుణుడు రాజీవ్, ప్రాజెక్టు మేనేజర్ శైలజలు రోడ్డు నిర్మాణ సంస్థ జీఎంఆర్ అధికారులు చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డిలు గురువారం కామినేని వై జంక్షన్ బ్లాక్‌స్పాట్‌ను పరిశీలించారు. ఎస్పీ నివేదికలో తెలిపినట్లుగా కామినేని వై జంక్షన్ వద్ద ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న పరిస్థితులను రాజీవ్ స్వయంగా పరిశీలించారు. వీరి వెంట సీఐ సుబ్బరామిరెడ్డి, స్థానిక ఎస్ఐ కే.గోవర్ధన్, ట్రాఫిక్ ఎస్ఐ అంజయ్య తదితరులు ఉన్నారు.



కామినేని వై జంక్షన్ ను పరిశీలిస్తున్న ఎన్‌హెచ్‌ఏఐ భద్రతా అధికారుల బృందం

రెండురకాల ప్రతిపాదనలు

ప్రమాదాల నివారణకు రెండు రకాల ప్రతిపాదనలను పరిశీలించనున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. కామినేని వై జంక్షన్ వద్ద 7.3 మీటర్ల ఎత్తులో పీయూపీ (పెడిస్ట్రీయన్ అండర్ పాసింగ్) ని నిర్మించడంతో పాటు హెరిటేజ్ కంపెనీ ఎదుట 5 మీటర్ల ఎత్తులో వీయూపీ (వెహికిల్ అండర్ పాసింగ్) ని నిర్మించాలా అనే ప్రతిపాదనలను తయారు చేయనున్నట్లు సమాచారం. కాగా ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి ఎక్కువ సమయం తీసుకోనున్నందున అప్పటి వరకు తాత్కాలికంగా హెరిటేజ్ వద్ద రోడ్డు డివైడర్‌ను తెంచి వనవే చేయాలని యోచిస్తున్నారు. నార్కట్‌పల్లి నుంచి కామినేనికి రావాల్సిన వాహనాలు దీంతో హెరిటేజ్ వద్ద క్రాస్ చేసుకుని వెళ్లాలి. అదేవిధంగా కామినేని నుంచి నార్కట్‌పల్లికి వెళ్లాల్సిన నల్లగొండ ఫ్లై ఓవర్ నుంచి మళ్లించేలా యోచిస్తున్నారు.

సమాచారం

రేపు స్కిల్ టెస్ట్

నల్లగొండ కల్చరల్ : నేషనల్ అన్వేషిక ఎక్స్‌పెరిమెంటల్ స్కిల్ టెస్ట్-2017ను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు డైట్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు డీఈవో చంద్రమోహన్, ఎన్ఏఈఎస్‌టీ జిల్లా కన్వీనర్ బుర్రి గోపాల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్(ఐఏపీటీ) జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టెస్ట్‌కు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 9, 10తరగతుల విద్యార్థులు హాజరయ్యే విధంగా యాజమాన్యాలు సహకరించాలని కోరారు. భౌతిక శాస్త్రంలోని ప్రయోగాలకు సంబంధించిన వీడియోలను చూపించి ప్రశ్నలకు వ్యక్తిగతంగా సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఈ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డీఆర్‌డీవో, ఆర్సీ ల్యాబ్ సందర్శనకు ఎంపికవుతారన్నారు. వివరాల కోసం ఈ నెంబరును 9490512005 సంప్రదించాలని కోరారు.

రేపు గ్రామీణ క్రీడల జట్ల ఎంపిక

నల్లగొండ స్పోర్ట్స్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక ఈ నెల 19న స్థానిక డాన్‌బాస్కో క్రీడా మైదానంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిక పోటీల నిర్వహణ అధ్యక్షుడు బాలశౌరి రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, లెగ్ క్రికెట్ విభాగాల్లో ఎంపిక చేస్తున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన టీమ్‌లను రాష్ట్ర స్థాయిలో ఈనెల 24, 25వ తేదీల్లో జరిగే పోటీలకు ఎంపికవుతాయన్నారు. ఆసక్తి గల బాల, బాలికలు ఈ నెల 19న ఉదయం 9 గంటలకు ఆధార్, వయస్సు ధృవ పత్రాలతో హాజరు కావాలని కోరారు. కార్యదర్శి కర్నాటి తరుణ్‌రెడ్డికి దరఖాస్తు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాల కోసం ఈ నెంబరును 9603011053 సంప్రదించాలని కోరారు.

చిత్రం..పురస్కారం



నల్లగొండ ఫొటోగ్రాఫర్లకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులు లభించాయి. తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ గురువారం ఈ మేరకు విజేతలను ప్రకటించింది. బెస్ట్ న్యూస్ పిక్చర్ విభాగంలో ఆర్.ఆకాష్(నమస్తే తెలంగాణ)కు బెస్టు ఫొటో పిక్చర్ విభాగంలో ప్రోత్సాహక బహుమతి, సంస్కృతి విభాగంలో సింగం వెంకటరమణ(ది హిందూ) తృతీయ, పండుగలు-జాతర విభాగంలో ఎం.శ్రీనివాస్(ది హాన్స్ ఇండియా) కన్సొలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. ఈ నెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ఈ ముగ్గురు అవార్డు అందుకోనున్నారు.

రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తేవాలి

తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి సాగర్

గొల్లగూడ : రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించేలా పార్లమెంటులో చట్టం తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. గురువారం సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని గతంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు చేసిందన్నారు. వాటి అమలుకు చట్టం తేవాలని కోరారు. ఈ అంశంపై ఈ నెల 31వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 237మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నానయని, వ్యవసాయ శాఖక ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించి రైతులను ఆదుకోవటానికి చర్యలు చేపట్టాలని కోరారు. బ్యాంకుల నుంచి రుణాలందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడుతున్నారన్నారు. రుణ విమోచన చట్టం చేయాలని, ఎరువుల సబ్సిడీని అమలు చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి బండా శ్రీశైలం, సహాయ కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కున్‌రెడ్డి నాగిరెడ్డి, కడారి కృష్ణ, ఐతరాజు నరసింహ, కత్తి శ్రీనివాస్ రెడ్డి, కొరివి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సాగర్

లెక్కల చిక్కులు!



- భూ విస్తీర్ణం సర్వేతో అయోమయం
- భూమి తక్కువ, పాస్‌బుక్కుల్లో ఎక్కువ
- అసలు విస్తీర్ణం తేలక సర్వేల మీద సర్వేలు
- రెవెన్యూ, వ్యవసాయ శాఖ రికార్డుల్లో వ్యత్యాసం
- పాత రికార్డులతో కుస్తీ పడుతున్న వీఆర్వోలు

(నల్లగొండ)

జిల్లాలో సాగులో ఉన్న భూమి, పాస్ బుక్కుల్లో నమోదైన దానికి లెక్కల్లో తేడాలుండటం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. గతంలో రైతు సమగ్ర సర్వే నిర్వహించిన ప్రభుత్వం ఆ తర్వాత ప్రతీ సెంటు భూమిని లెక్కించేందుకు సమాయత్తమవుతోంది. తాతలు, తండ్రుల నాటి నుంచి వంశపారంపర్యంగా వస్తున్న భూములు, ఆస్తులకు సంబంధించి అసలు వారసుల దగ్గర సరైన సమాచారం లేదు. పటేల్, పట్వారీ వ్యవస్థ ఉన్న హయాంలో రికార్డుల్లో ఇష్టానుసారంగా నమోదు చేయడంతో ప్రస్తుతం అవి ఇబ్బందిగా మారాయి. వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి ప్రభుత్వం ప్రతి ఎకరాకు రూ.4 వేల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.8 వేలు ఉచిత ఎరువుల పథకం కింద ఇవ్వనుంది. దీంతోపాటు బ్యాంకు రుణాలు, ఇతర పథకాల అమలుకు భూముల లెక్కలు అవసరం. కాగా, ఈ లెక్కలు తేలకపోవడంతో ప్రభుత్వం గందరగోళంలో పడింది. ఈ నేపథ్యంలో వరుసగా సర్వేలు చేయిస్తున్న ప్రభుత్వం గందరగోళానికి గురి చేస్తోందని ప్రజలు, రైతులు పేర్కొంటున్నారు.

రెండు శాఖల మధ్య తేడా

రెవెన్యూ రికార్డులు, వ్యవసాయ శాఖ వద్ద ఉన్న రికార్డుల్లో వ్యత్యాసం ఉంది. రైతు సమగ్ర సర్వేలో వ్యవసాయ శాఖ నాలుగున్నరల లక్షల మంది రైతులు జిల్లాలో ఉన్నారని తేల్చింది. కాగా, రెవెన్యూ శాఖ మూడున్నర లక్షల మంది ఉన్నట్లు స్పష్టం చేసింది. దీంతో కలెక్టరేట్ నుంచి ప్రత్యేకంగా ఫైళ్లను తెచ్చి పరిశీలించాల్సి వచ్చింది. లక్ష మంది రైతుల సంఖ్య తేడా ఉండటంతో రెండు శాఖలు అయోమయానికి గురవతున్నాయి. ఈ పరిస్థితికి ఎవరు కారకులో తేలడం లేదు. సంఖ్యాపరంగా రైతుల లెక్కలు తేలని పరిస్థితుల్లో భూముల లెక్కలు ఎలా తేల్చాలనేది తెలియని పరిస్థితి. జిల్లాలో 9 లక్షల ఎకరాల సాగు భూములు ఉన్నాయని గతంలో తేల్చగా ఇది ఎంత వరకు వాస్తవమనేది అర్థం కాని ప్రశ్న. లక్షన్నర ఎకరాల్లో వివిధ తోటలు ఉండగా, అధికారులు మాత్రం 60 వేల ఎకరాల్లోనే తోటలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో సర్వే లోపభూయిష్టంగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అత్యాధునిక పద్ధతులతోనైనా...

భూముల లెక్క సక్రమంగా తేలకపోవడంతో ప్రభుత్వం ఆధునిక పద్ధతులు, నూతన యంత్ర పరికరాల ద్వారా మళ్లీ సర్వే నిర్వహిస్తోంది. జిల్లాలోని 31 మండలాల్లో సాగుకు యోగ్యమైన భూములతో పాటు పోరంబోకు, బంచరాయి, చెరువు శిఖాలు, పడావు బడిన భూములు, గుట్టల ప్రాంతాలు ఎంత మేరకు ఉంటాయనేది ఈ సర్వేతో తేలుతుందన్న అభిప్రాయంలో ప్రభుత్వానికి ఉంది. గతంలో గుట్టలను సాగు భూమిగా రికార్డుల్లో చూపించి నకిలీ పాస్‌బుక్‌ల ద్వారా కోట్ల రూపాయలు పంట రుణాలుగా పొందారు. దీంతో బ్యాంకులు మోసపోవడమే గాక ప్రభుత్వ ఖజానాకు సైతం గండి పడింది. నూతన సర్వేతోపాటు ప్రతి రైతుకు చెందిన భూముల వివరాలను సేకరించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి భవిష్యత్‌లో నకిలీ పాస్ పుస్తకాలకు వీలు లేకుండా చూడటమేగాక నూతన పాస్ పుస్తకాలు జారీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పలువురు రైతులు మధ్య హద్దుల సమస్యలు ఏళ్ల తరబడిగా వివాదాస్పదంగా ఉన్నాయి. ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ సారి సర్వేతో భవిష్యత్‌లో ఎలాంటి సమస్య రాకుండా చూడటంతోపాటు మరొకసారి సర్వే చేయాల్సిన అవసరం రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రికార్డులతో కుస్తీ పడుతున్న వీఆర్వోలు

గ్రామాల్లో రైతుల మధ్య చిక్కులు పెడుతున్న పటేల్ పట్వారి వ్యవస్థను నాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు రద్దు చేశాక మళ్లీ వీఆర్వోల వ్యవస్థను (గ్రామ రెవెన్యూ అధికారి) తెచ్చినప్పటికీ ఏమాత్రం మార్పు రాలేదు. రైతుల మధ్య చిచ్చులు, హద్దుల వద్ద సమస్యలు, ఒకరి భూమిని మరొకరికి పట్టా చేయడం, భూమి కబ్జాలో ఒకరు, పహాణీల్లో మరొకరి పేరు, సర్వే నెంబర్లలో తేడాలు గందరగోళానికి దారి తీశాయి. దీనిపై దృష్టి సారించిన ప్రభుత్వం సంస్కరణల పేరుతో పలుమార్లు చేస్తున్న సర్వేలు అస్తవ్యవస్తంగా ఉంటున్నాయి. సర్వే, రికార్డులను ఆన్‌లైన్ చేసేది కూడా రెవెన్యూ అధికారులే కావడంతో చాలా ప్రాంతాల్లో యథావిధిగా రికార్డులు నమోదైనట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక నూతన సర్వే కోసం గ్రామాల్లో రికార్డులను పరిశీలిస్తున్న వీఆర్వోలు వాటితో కుస్తీ పడుతున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటే భూములు ఎవరి పేరు మీద ఉన్నాయి, ఎంత ఉందనేది సమగ్రంగా సర్వే చేస్తే తప్ప వీలు కాదు. అయితే పాత రికార్డులన్నీ గందరగోళంగా ఉండటంతో ఏవిధంగా ముందుకు వెళ్లాలో తెలియని పరిస్థితి. దీంతో సీఎం కేసీఆర్ ఆలోచన విధానానికి సంబంధిత శాఖాధికారులు సరైన విధంగా స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

రిజిస్ట్రేషన్ల శాఖకు తగ్గిన ఆదాయం

● రిజిస్ట్రార్ వాసుదేవరావు



మోత్కూరు: జిల్లాల విభజన, రియల్ వ్యాపారం తగ్గడంతో రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పడిపోయిందని ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ వాసుదేవరావు పేర్కొన్నారు. గురువారం మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో మూడు మాసాలకు రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.86 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, రూ.63 కోట్లు మాత్రమే వచ్చాయన్నారు. మోత్కూరులో రూ.2.58 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ.73 లక్షలు మాత్రమే వచ్చాయన్నారు. గత ఏడాది రూ.1.50 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రిజిస్ట్రేషన్లకు ఆధార్ తప్పనిసరి నమోదు చేయాలన్నారు. పబ్లిక్ డాటా ఎంట్రీ బయట కూడా ఆన్‌లైన్ చేయించవచ్చన్నారు. జిల్లావ్యాప్తంగా నెట్ సమస్య తీవ్రంగా ఉందని, సర్వర్ సక్రమంగా పని చేయడం లేదని, రోజూ సాయంత్రం మూడు, నాలుగు గంటలకు మాత్రమే నెట్ కనెక్షన్ దొరుకుతుండటంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమస్యను పరిశీలించేందుకే తాను ఇక్కడికి వచ్చినట్టు చెప్పారు. దసరా తర్వాత నూతన సాఫ్ట్‌వేర్ అమల్లోకి వస్తుందని, అప్పటి వరకు ఇబ్బందులు తప్పవన్నారు. ఆయన వెంట మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ జ్యోతి ఉన్నారు.

కొన..సాగుతోంది



- నత్తనడకన దళితులకు భూ పంపిణీ
- నిర్లక్ష్యం చేస్తున్న అధికార యంత్రాంగం
- భూమిని గుర్తించి కొనుగోలు చేయడంలో తాత్సారం
- సకాలంలో స్పందించని తహసీల్దార్లు
- పర్యవేక్షణ లోపంతో ముందుపడని ప్రభుత్వ పథకం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

అధికారంలోకి రాగానే నిరుపేద దళితులందరికీ మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ హామీలు గుప్పించింది. అయితే అధికారంలో వచ్చాక ప్రభుత్వం భూ పంపిణీపై దృష్టి సారించడం లేదు. దీంతో పేదరికంలో ఉన్న దళిత కుటుంబాలకు భూమి దక్కడం లేదు. అసలు భూములను గుర్తించే విషయంలో తహసీల్దార్లు స్పందించడం లేదు. ఆపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వం తహసీల్దార్లకు భూమిని గుర్తించడంతోపాటు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం పెడ చెవిన పెడుతోంది. దీంతో దళితుల కుటుంబాలకు భూ పంపిణీ అబాసుపాలవుతోంది. 2014 నుంచే ఈ కార్యక్రమాన్ని తీసుకునప్పటికీ అంతగా ముందుకు సాగడం లేదు. వేళ్లపై లెక్కించేలా కార్యక్రమం సాగుతోంది.

లబ్ధిదారుల ఎంపిక అంతంతే...

భూమిని గుర్తించి కొనుగోలు చేయడంలో తాత్సారం చేస్తున్న అధికారులు భూ పంపిణీనే మరిచినట్టు వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 2014-15లో భూమి లేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు 273 ఎకరాలను 109 మందికి పంపిణీ చేశారు. ప్రభుత్వం ఎకరాకు రూ.4.50లక్షల నుంచి రూ.5లక్షల లోపు మాత్రమే ఇస్తోంది. మార్కెట్‌లో మాత్రం భూముల ధరలు భారీగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రూ.7లక్షల నుంచి రూ.10లక్షల వరకు ఎకరా ధర పలుకుతోంది. దీంతో ప్రభుత్వం ఇస్తున్న ధరకు పొంతన కుదరడం లేదు. అదేవిధంగా 2015-16లో ఉమ్మడి జిల్లాలో 1344 ఎకరాలను లక్ష్యంగా నిర్ణయించి కేవలం 122 ఎకరాలు మాత్రమే 48 కుటుంబాలకు పంపిణీ చేశారు. 2016-17లో నల్లగొండ జిల్లాలో 119 ఎకరాలు 45 నిరుపేద దళిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఉమ్మడి జిల్లాలో భూ పంపిణీ పరిస్థితి ఎలా ఉందో విభజన అనంతరం కూడా అలాగే ఉంది.

సరైన కార్యాచరణ లేక...

దళితులకు భూ పంపిణీపై చేస్తున్న సమీక్షలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. సరైన కార్యాచరణ లేక ఈ పథకం అమలులో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిధుల కేటాయింపు నామమాత్రంగా ఉండటం, సరైన ధర ఇవ్వకపోవడంతో రైతులు భూములు విక్రయించేందుకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం చెల్లిస్తున్న ధర కొద్దిగా ఉండటం, ఇతరులకు విక్రయిస్తే అధికంగా వస్తుండటంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. మూడెకరాల భూమిని ప్రతి నిరుపేద కుటుంబానికి అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం మూడున్నరేళ్లయినా పథకాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. రాష్ట్ర స్థాయి అధికారులు సైతం ఎప్పటికప్పుడు సమీక్షించకపోవడం, నిధులు భారీగా కేటాయించకపోవడంతో దళితులకు భూ పంపిణీ పథకంపై నీలినీడలు అలుముకున్నాయి. కావాలనే ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తోందని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శాఖల మధ్య సమన్వయ లోపం


రెవెన్యూ, ఎస్సీ కార్పొరేషన్ మధ్య సమన్వయ లోపంతో పథకం ముందుకు సాగడం లేదు. భూములు గుర్తించాలని తహసీల్దార్లకు ప్రభుత్వం ఆదేశాలివ్వగా వారు నిర్లక్ష్యం చేస్తున్నారు. తహసీల్దార్లు ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు సహకరించకపోవడం, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తహసీల్దార్లతో సమీక్షించకపోవడంతో భూ పంపిణీ పథకం ముందుపడటం లేదు. కోట్లాది రూపాయలు ఈ పథకానికి వెచ్చిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ నిధుల కేటాయింపు తక్కువగా ఉండటం, మార్కెట్ ధరలకు అనుగుణంగా ధర చెల్లించకపోవడంతో భూ పంపిణీ అటకెక్కుతోంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.30 (అడుగులు) (115.26 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 450 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 671 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 671 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 779.30 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.35 అడుగులు
ఇన్‌ఫ్లో : 170 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.55 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

వంటింట్లో... ఉల్లి మంట..


ఉల్లిగడ్డ కొనుగోలు చేస్తున్న రిటైల్ వ్యాపారులు

- చుక్కలు చూస్తున్న ధర.. మూడు రోజుల్లో రూ.12 నుంచి రూ.35
- దిగుబడి ప్రాంతాల్లోనే పెరుగుతున్న ధరలు..
- కొత్త పంట వస్తే... తగ్గుతుందంటున్న వ్యాపారులు
- ఉమ్మడి జిల్లాలో రోజుకు ఉల్లి వినియోగం 165 టన్నులు..

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

ఉల్లి లేకుండా వంట కుదరదు.. కూరల వండటానికి ఉల్లికి అత్యంత ప్రాధాన్యత. అటువంటి ఉల్లి ధర వింటుంటే సామాన్యుడు ఉలిక్కిపడుతున్నాడు.. రోజురోజుకు పెరుగుతున్న ఉల్లిగడ్డల ధరలతో మధ్యతరగతి.. సామాన్యవర్గాల ప్రజల ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉల్లి ధర దానిని కోయకుండానే పెట్టిస్తోంది.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు రోజుల క్రితం కిలో రూ.10-రూ.12 ధరల పలికిన నాణ్యమైన ఉల్లిగడ్డ.. ప్రస్తుతం రూ.30నుంచి రూ.35 వరకు పలుకుతుంది.. నాసి రకం ఉల్లిగడ్డ ధర కూడ రిటైల్‌గా రూ.20 నుంచి రూ.25వరకు పలుకుతోంది. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని అన్ని పట్టణాల్లో ఉల్లిగడ్డ ధర రూ.30 పలుకుతోంది.. ఒకవైపు బియ్యం, నూనెలు, పప్పుల ధరలు ఆకాశాన్నంటుతుండగా... కూరగాయాల ధరలు అందకుండా పోతుండగా... ఇప్పుడు తాజాగా ఉల్లిగడ్డ ధర కూడా పెరుగుతుండటంతో ఇక కొనేదెలా.. తినేదెలా అనే ఆందోళన వ్యక్తమైతోంది.

దిగుబడి ప్రాంతాల్లోనే ధరలు పెరుగుదల...

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉల్లిగడ్డకు పూర్తిగా ఇతర రాష్ట్రాలపైనే ఆధారపడుతోంది. జిల్లా కేంద్రం భువనగిరితో పాటు చౌటుప్పల్, ఆలేరు, మోత్కూరు, రామన్నపేట వంటి పట్టణాల్లో ఉల్లిగడ్డను హైదరాబాద్ మార్కెట్ నుంచి దిగుమతి చేసుకుంటారు. అయితే హైద్రాబాద్ ఉల్లి మార్కెట్‌కు ఎక్కువగా మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాల నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటారు. అయితే మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో వర్షాల కారణంగా ఉల్లి పంటలు దెబ్బతిన్నాయని సమాచారం. దీంతో దిగుమతిపై ప్రభావం చూపడంతో ఏపీలోని జిల్లాల్లో కూడా ఉల్లిధరలు పెరుగుతున్నాయని సమాచారం తెలిసిన వెంటనే హైదరాబాద్ మార్కెట్‌లో అమాంతం ధరలు పెంచారని వ్యాపారులు అంటున్నారు. హైద్రాబాద్ మార్కెట్‌లో టోకుగా నాణ్యమైన ఉల్లిగడ్డ ధర క్వింటాల్‌కు రూ.3వేల వరకు పలుకుతుందని, రిటైల్ మార్కెట్‌కు వచ్చి వినియోగదారుడికి చేరే వరకు దాని ధర రూ.35 చేరుకుంటుందని రిటైట్ వ్యాపారులు వాపోతున్నారు.

రోజుకు 165 టన్నుల ఉల్లి వినియోగం

ఉల్లి లేకుండా ఏ ఇంటిలో పూట గడవదు.. దాదాపు సగటున ప్రతి కుటుంబం 150 గ్రాముల ఉల్లిగడ్డ వినియోగిస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం 11,00,119 కుటుంబాలు ఉన్నాయి. ఈ కుటుంబాల ఆహార అవసరాల కోసం రోజుకు జిల్లాలో 165 టన్నుల ఉల్లిగడ్డ అవసరమవుతోంది. నల్లగొండ జిల్లాలో 5,09,502 కుటుంబాలకు 76.42 టన్నులు, సూర్యాపేట జిల్లాలోని 3,58,109 కుటుంబాలకు రోజుకు 53.71 టన్నులు, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 2,32,518 కుటుంబాలకు 34.87 టన్నుల ఉల్లిగడ్డ అవసరమని అంచనా.. అయితే జిల్లాలో ఉల్లిగడ్డ సాగు నామమాత్రం కావడంతో దాదాపు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి. ఉమ్మడి జిల్లాలోని ఉల్లిగడ్డ వ్యాపారులు హైద్రాబాద్ మార్కెట్‌పై ఆధారపడుతుంటారు. హైదరాబాద్ ఉల్లిగడ్డ టోకు వ్యాపారం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి దిగుబడి చేసుకుంటోంది. దీంతో ఉల్లిగడ్డ సాగుచేసే రాష్ట్రాల వాతావరణ పరిస్థితులు, ఉల్లి దిగుబడులు.. ఆయా రాష్ట్రాల ఉల్లి మార్కెట్, ధరలపైనే జిల్లాలో ఉల్లి ధరల హెచ్చుతగ్గులు ఆధారపడుతాయని జిల్లాలోని టోకు వ్యాపారులు అంటున్నారు. అయితే ఉల్లిని ఎగుమతి చేసే రాష్ట్రాలల్లో ఊహాగానాల ఆధారంగా కూడా వ్యాపారులు, దళారులు కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా ధరల పెరుగుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం మూడు, నాలుగు రోజుల్లో ఉల్లి ధర రెండు, మూడు రెట్లు పెరగడానికి కారణం మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో ఉల్లి పైరు దెబ్బతిని అనుకున్నంత సరుకు వచ్చే పరిస్థితి లేదని, ఏపీలోని కర్నూల్ వంటి జిల్లాలో ఉల్లి చేతికి అందే వరకు ఆలస్యమవుతుందనే కారణాలతోనే ధరలు పెంచారని రిటైల్ వ్యాపారులు అంటున్నారు. అయితే మార్కెట్‌లో దళారుల మాయజాలం అరికట్టగలిగితే ప్రస్తుతం పెరుగుతున్న ఉల్లి ధరలు.. త్వరలోనే దిగివచ్చే అవకాశాలు ఉంటాయంటున్నారు.

మూడింతలైన ఉల్లి ధర



నెల రోజుల క్రితం రూ.100కు పది కిలోల ఉల్లిగడ్డలు కొన్నా. ఇప్పుడు రూ.330 పెడితేనే పది కిలోలు వచ్చాయి. రోజురోజుకు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పేద వాళ్ల బతకడం కష్టమైతుండగా.. కొత్తగా ఉల్లిగడ్డ ధర కూడా ఇంతగా పెరిగితే కొనెదెట్లా.. తినేదెట్లా...

- లక్ష్మమ్మ, గృహిణి, సూరపల్లి

మహారాష్ట్రలో ఉల్లి పంటలు దెబ్బతిన్నాయని...

జిల్లాలో ఉల్లి అవసరాలు మహారాష్ట్ర, ఏపీలోని కర్నూల్‌పైనే ఆధారపడి ఉన్నాయి. హైదరాబాద్ టోకు మార్కెట్ నుంచి జిల్లాలోని హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుని రిటైల్ వ్యాపారులకు విక్రయిస్తుంటారు. అయి తే మహారాష్ట్రలో వర్షాలకు ఉల్లి పంట దెబ్బతినడం, సరిగా దిగుమతి లేక కొరత ఏర్పడింది. కర్నూల్ నుంచి హైద్రాబాద్‌కు ఉల్లి లారీలు వస్తే.. ధరలు దిగివస్తాయి.

- బి.అశోక్, టోకు ఉల్లివ్యాపారి

యాదాద్రిలో భక్తుల పూజల సందడి

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో గురువారం భక్తుల పూజల సందడి నెలకొంది. పవిత్ర శ్రావణమాసం చివరి వారం, కావడంతో పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కు పూజలు చేపట్టారు. దీంతో ఆలయ తిరువీధులు, మండపాలు, దర్శన క్యూలైన్లు భక్తుల రద్దీతో నిండి పోయాయి. ధర్మదర్శనాలలో గంట సమయం పట్టింది. వ్రతమండపంలో 272 మంది భక్తులు కుటుంబసమేతంగా సత్యదేవుడిని కొలుస్తూ వ్రత పూజలు చేపట్టారు.

శాస్త్రోక్తంగా నిత్యారాధనలు...

స్వామికి గురువారం నిత్యపూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన అర్చకులు బాలాలయంలోని కవచమూర్తులను ఆరాధించారు. ఆలయ మండపంలో ఉత్సవ మూర్తులకు నిజాభిషేకం, తులసి అర్చనలు చేసి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. అనుబంధ శివాలయంలో ముక్కంటిని కొలుస్తూ నిత్యారాధనలు జరిగాయి. సాయంత్రం బాలాలయంలో దర్బారు, వెండి జోడు సేవలు, స్వామి, అమ్మవార్లకు సహస్రనామార్చనలు కొనసాగాయి. స్వామికి గురువారం భక్తుల నుంచి రూ.12,18,763 ఆదాయం సమకూరింది.


రాజగోపురంపై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న శిల్పులు

ఆలయంలో అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ లక్ష్మీనరసింహాచారి పూజలు

స్వామిని గురువారం అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ లక్ష్మీనరసింహాచారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆయన బాలాలయంలోని కవచమూర్తులను సువర్ణ పుష్పాలతో కొలిచారు. పూజల అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనం చేశారు. ఆయనను ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వామి అభిషేకం లడ్డూ మహాప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు గజ్వేల్ రమేశ్ బాబు, గజ్వేల్ రఘు, రాజన్‌బాబు, సిబ్బంది సింహాచార్యులు, వైసీపీ నాయకులు వడ్లోజు వెంకటేష్ ఉన్నారు.

శరవేగంగా రాజగోపుర పనులు

యాదాద్రి ఆలయ విస్తరణలో భాగంగా కృష్ణరాతి శిలలతో నిర్మిస్తున్న ఆలయ రాజగోపుర పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రధానాలయం చుట్టూ నాలుగు వైపులా నాలుగు ఐదు అంతరాల రాజగోపురాలు, తూర్పు దిక్కులో మూడంతస్తుల రాజగోపురం, పడమర వైపు ఏడు అంతరాల మహారాజగోపురం నిర్మాణాలు రానున్నాయి. ఈ మేరకు మూడంతరాల, ఏడంతస్తుల గోపురాలు, తూర్పు, ఉత్తర రాజగోపురాల పనులను శిల్పులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తూర్పు, ఉత్తర రాజగోపురాల కపాల శిల(రాతి స్లాబ్) పనులు పూర్తయ్యాయి. కాగా గురువారం రాజగోపురాలపై భాగంలో నిర్మించే కర్ణకూట నిర్మాణానికి సంప్రదాయ పద్ధతిలో స్థపతి సుందరరాజన్ పర్యవేక్షణలో పూజలు చేపట్టి పనులు ఆరంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ స్థపతులు మోగిలి, గణేష్, ఆదిత్య, శిల్పి కాంట్రాక్టర్లు ఉన్నారు.


దర్శన క్యూలైన్లలో భక్తజనులు

నేడు యాదాద్రిలో సామూహిక వరలక్ష్మి వ్రతపూజలు

శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని స్వామి సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించనున్నట్టు ఈవో గీతారెడ్డి తెలిపారు. వ్రత పూజా సామగ్రిని దేవస్థానమే అందజేస్తుందని ఆమె తెలిపారు. శుక్రవారం ఉదయం 8:30 గంటలకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన రైస్ మిల్లర్స్ సుదర్శన్ హోమ పూజల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.


మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కొత్తిమీర ఆదాయ పంట

- నెలకు రూ. 70వేల నుంచి లక్ష రూపాయల ఆదాయం
- ప్రోత్సహించాలని కోరుతున్న రైతులు

బొమ్మలరామారం: రాష్ట్రంలో కరువు ప్రాంతంగా పేరొందిన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో ఆరుతడి పంటల సాగుతో కరువును అధిగమించేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. భూగర్భజల స్థాయి పడిపోవడంతో మండలంలో కొన్నేళ్లుగా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల్లో ఆకు కూరలు, కూరగాయల సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. సీజన్‌తో సంబంధం లేకుండా మండల రైతులు వివిధ రకాల ఆరుతడి పంటలు సాగు చేసి ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతీ ఇంట్లో రుచికరమైన వంటకాలు వండేందుకు గృహిణులు తప్పనిసరిగా కొత్తిమీర ఎక్కువగా వాడుతుంటారు. దీంతో మార్కెట్‌లో కొత్తిమీరకు మార్కెట్లో మంచి గిరాకీ ఉండడాన్ని గమనించిన పలువురు రైతులు కొత్తిమీర సాగుపై దృష్టి సారించారు. అందులో భాగంగానే మండలంలోని హాజీపూర్ గ్రామానికి చెందిన దాసరి చిన్నం మల్లారెడ్డి 20 సంవత్సరాలుగా 4 ఎకరాల విస్తీర్ణంలో 20 గుంటల నుంచి ఒక ఎకరా మేరకు కొత్తిమీర సాగు చేసి ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు.



బొమ్మలరామారం మండలం హాజీపూర్‌లో సాగు చేసిన కొత్తిమీర పంట


కొత్తిమీర సాగు ప్రత్యేకత

కొత్తిమీర ఆరుతడి పంటల్లో తక్కువ వ్యవధిలోనే ఎక్కువ లాభాలు అందిస్తుంది. వ్యవసాయ అధికార సలహాలు లేకుండానే పలువురు రైతులు కొత్తిమీర సాగు చేపడుతున్నారు.

కొత్తిమీర సాగుకు తక్కువ పెట్టుబడితో పాటు ఎక్కువ లాభాలు పొందవచ్చు. దాసరి చిన్నం మల్లారెడ్డి తన 20 గుంట భూమిలో దాదాపు రూ.23 వేల పెట్టుబడితో సాగు చేసి లక్షల్లో ఆదాయం ఆర్జిస్తున్నారు. కొత్తిమీర సాగు చేసినప్పటి నుంచి 25 రోజుల్లో పంట చేతికందుతుంది. పంట సాగు సమయాల్లో రోజువారి నీటి అవసరం ఎక్కువ లేకుండా రోజువిడిచి రోజు నీరు పెట్టడంతో పంట బలంగా పండుతుంది. విత్తనాలు వేసినప్పటి నుంచి 25 రోజుల తర్వాత పంట కొత్తిమీర కట్టలు కట్టే ఎత్తుకు ఎదుగుతుంది. అందుబాటులో గల మార్కెట్లో, రైతుబజారులో రైతులే స్వయంగా విక్రయిస్తున్నారు. ఒక్కొక్క కట్టకు రూ.3 నుంచి 5 రూపాయల వరకు అమ్మడంతో ప్రతీరోజు 2 నుంచి 3 వేల వరకు లాభాలు పొందుతున్నామని పలువురు రైతులు పేర్కొంటున్నారు. వాతావరణం అనుకూతలను బట్టి కొత్తిమీర సాగును ఎక్కువ విస్తీర్ణంలో మండల రైతులు సాగు చేసేందుకు దృష్టి పెడుతున్నారు. కష్టకాలంలోనైనా కొత్తిమీర సాగు చేసిన రైతులు మంచి ఆదాయాన్ని సంపాదించుకుంటున్నారు. వర్షాలపై ఆధారపడి వరి సాగు చేసి నష్టపోయిన రైతులు కొత్తిమీర పంట సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు.

20 గుంటల పొలంలో పెట్టుబడి

దనియాల విత్తనాలు	రూ. 10వేలు
పొలాన్ని చదునుకు	రూ.8 వేలు
కొత్తిమీర కోసే కూలీలకు	రూ. 5 వేలు




● కష్టకాలంలో గట్టెక్కాను...



కరువు పరిస్థితుల్లో కొత్తిమీర పంట సాగు చేయడంతో ఆర్థికంగా గట్టెక్కాను. 20 ఏళ్లుగా కొత్తిమీర పంటను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో లాభాలు పొందుతున్నాం. ప్రతీరోజు మార్కెట్లు, రైతుబజార్లలో కొత్తిమీర విక్రయిస్తాను. సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు కుటుంబ సభ్యులమంతా కలిసి కొత్తిమీర పంటను కోసి కట్టలు కట్టి అమ్ముకునేందుకు సిద్ధం చేస్తాం. ఏడాది పొడవునా ఇదే విధంగా ఎంతో కష్టపడి పని చేయడంతో ఖర్చులు పోను ప్రతీ నెల రూ. 70వేల ఆదాయం వస్తుంది. సీజన్ బట్టి కొత్తిమీరకు మంచి గిరాకీ ఉంటుంది. గడిచిన వేసవిలో కొత్తిమీర సాగుపై నెలకు రూ. లక్ష ఆదాయం పొందాను.

● దాసరి చిన్నం మాల్లారెడ్డి, రైతు, హాజీపూర్





బావిలో నీరు అయిపోగానే ఆటోమెటిక్‌గా ఆన్ ,ఆఫ్ అయ్యేలా చేసే పరికరం,

ఖర్జూరతో భలే లాభాలు


● సాగులో రాణిస్తున్న నల్లగొండ జిల్లా రైతు ● క్వింటాకు రూ.12వేల పైమాటే...



నల్లగొండ: ఎక్కడో ఎడారి పంటగా పేరుబడిన ఖర్జూర సాగు వైపు నల్లగొండ జిల్లా రైతులు మొగ్గు చూపేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖర్జూర అసలు ఎక్కడ పడుతుందో తెలియని పరిస్థితి ఉంది. జిల్లాకు చెందని రైతు ఖర్జూరను సాగు చేసి చూపిస్తున్నాడు. నల్లగొండ మండలం నర్సింగ్‌భట్ల గ్రామంలో బండారు ఆగమయ్య అనే రైతు రెండు ఎకరాల్లో ఖర్జూరను సాగు చేస్తున్నాడు. ఏ పంట వేస్తే లాభం వస్తుందన్న ఆలోచన చేసిన సదరు రైతు ఖర్జూరను సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందని భావించి ఖర్జూరను వేశాడు. ఒక్కో మొక్క ధర రూ.3వేలు ఉన్నా ఆ రైతు మొక్కలను కొనుగోలు చేసి తన భూమిలో పెంచాడు. దుబాయి నుంచి దిగుమతి చేసుకున్న టిష్యూ కల్చర్ (కణజాల వర్ధనం) ఖర్జూర మొక్కలను గుజరాత్ నర్సరీల్లో తెస్తున్నారు. వాస్తవానికైతే చౌడు నేలల్లో ఎలాంటి పంటలు పండే అవకాశాలు ఉండవు. దీంతో ఆ రైతు ఖర్జూర వైపు మొగ్గు చూపాడు. 2012లో రెండు అడుగుల మేరకు గుంతలు తీసి రెండు ఎకరాల్లో మొక్కలు నాటారు. చౌడు భూమి కావడంతో ఆ గుంతల్లో ఎర్రమట్టిని పోసి మొక్కలు పెంచారు. ఒక్కో పాదు మధ్య 20 అడుగుల దూరం ఉండేలా ఎకరాకు 70 మొక్కలను నాటారు. బోరు నీటిని డ్రిప్ ద్వారా ఈ మొక్కలకు అందిస్తున్నారు. పరపరాగ సంపర్కం కోసం ఎకరాకు ఐదు మగ ఖర్జూర చెట్లను కూడా నాటారు. ఈ మగ చెట్లను నుంచి వచ్చే కాయలను పొడిచేసి ఆ పొడిని ఆడ ఖర్జూర చెట్లకు వచ్చే గెలలపై చల్తారు.

స్వల్పంగానే పెట్టుబడులు...

రెండెకరాల ఖర్జూర సాగు కోసం పెట్టుబడులు స్వల్పంగానే ఉంటున్నాయి. సంవత్సరానికి ఎకరాకు రూ.10వేలు ఖర్చు వస్తుంది. ఏడాదికి ఐదుసార్లు ఎరువులు వేయాల్సి ఉంటుంది. శిలీంద్రాలు, కుమ్మర పురుగు ఆశించకుండా, తెగుళ్లు సోకకుండా క్రిమిసంహారక మందులు నెలకోసారి పిచికారీ చేయాల్సి ఉంటుంది. చిలుకలు, ఉడతలు కాయలు తినకుండా గెలలకు ఉల్లి సంచులను కడతారు. సంవత్సరానికి ఒకసారి పంట దిగుబడులు వస్తాయి. గతేడాది జూలైలో దిగుబడి రాక ప్రస్తుతం ఈ సంవత్సరం కూడా కోతకు రావడమే కాకుండా అప్పుడే అమ్మకాలు ప్రారంభించారు. ఒక్కో కిలోకు రూ.120కి మార్కెట్లో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలోనే ఈ పంట దిగుబడులు అమ్మేందుకు సరిపోతుంది. అదేవిధంగా యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ నుంచి కూడా కొంతమంది వ్యాపారులు వచ్చి ఖర్జూరను కొనుగోలు చేసి వెళ్తున్నారు. ప్రతియేటా మార్చిలో కోతకు వస్తుండగా జూలైలో పంట దిగుబడి వస్తుంది. ప్రతి చెట్టుకు 20 కిలోల చొప్పున దిగుబడి వస్తున్నట్లు సమాచారం. తొలి సంవత్సరం 14 క్వింటాళ్లకు రూ.2లక్షల ఆదాయం వచ్చినట్లు రైతు పేర్కొంటున్నారు.



నర్సింగ్‌భట్ల గ్రామంలో సాగు చేసిన ఖర్జూర పంట

మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలి

● బండారు ఆగమయ్య, ఖర్జూర రైతు



ఖర్జూరకు మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడం కోసం మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలి. పత్తి, మిరప పంటలను సాగు చేసి నష్టపోవడం కంటే ఖర్జూర చెట్లను పెంచుకుంటే లాభాలు వస్తాయి. రైతుకు నమ్మకమైన దిగుబడులతో పాటు ఆదాయం కూడా లభిస్తుంది. ప్రభుత్వం ఖర్జూరను సాగు చేసే రైతులను ప్రోత్సహించాలి. ఎండు ఖర్జూరగా మార్చడానికి ప్రాసింగ్ యూనిట్లు లేకపోవడం వల్ల కోసిన నాలుగైదు రోజుల్లోనే పంటను అమ్ముకోవాల్సి ఉంటుంది. పచ్చిగా ఉన్నప్పుడే ఈ దిగుబడులను విక్రయించాల్సి ఉంటుంది. మొక్కలు నాటినప్పుడు జీవాల పెంట వేసి నాటితే మొక్కలు ఏపుగా పెరుగుతాయి.

రైతే సృష్టికర్త



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఆయన ఫాంహౌజ్‌లో సోలార్ పవర్ స్ప్రేయర్ పని విధానాన్ని వివరిస్తున్న రూపకర్త మల్లేష్ (ఫైల్‌ఫోటో)

వ్యవసాయంలో పంటల ఉత్పత్తులకు రోజురోజుకూ ఖర్చు పెరుగుతోంది.. ఫలితంగా కూలీల కొరత... పశుసంపద తగ్గుతోంది. దీంతో రైతులే శాస్త్రవేత్తలుగా మారి పలు రకాల వ్యవసాయ పరికరాలు తయారు చేసుకుంటున్నారు. గ్రామీణ రైతులు, యువకులు తయారుచేస్తున్న పలు రకాల పరికరాలతో ఖర్చు, శ్రమ తగ్గుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ఆజీంపేట గ్రామానికి చెందిన బొమ్మగాని మల్లేశం రైతులకు ఉపయోగపడే పలు రకాల పరికరాలు రూపొందించి పలువురి మన్ననలు పొందుతున్నాడు. అంతేకాక సీఎం కేసీఆర్, మంత్రులు జగదీష్‌రెడ్డి, ఈటెల రాజేందర్ ప్రశంసలు అందుకున్నాడు. రైతులు చేలకు క్రిమిసంహారక మందు పిచికారీ చేయడానికి చేతిపంపు లేదా పెట్రోల్‌తో నడిచే తైవాన్ స్ప్రేయర్ వాడతారు. పెట్రోల్ ఖర్చు భారం రైతుపై పడకుండా ఉండాలన్న ఆలోచనతో సోలార్ పవర్ స్ప్రేయర్‌ను రూపొందించాడు. దానికి చార్జింగ్ బ్యాటరీని కూడా అమర్చారు. ఈ సోలార్ పవర్ స్ప్రేయర్ పనితీరును పరిశీలించిన రైతులతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు జగదీష్‌రెడ్డి, ఈటెల రాజేందర్ తదితరులు అతన్ని అభినందించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లాస్థాయి గ్రామీణ శాస్త్రవేత్త అవార్డు కూడా అందుకున్నాడు.

● మోత్కూరు

ఎన్నో నూతన పరికరాల తయారీ

గ్రామీణ యువశాస్త్రవేత్త మల్లేష్ ప్రతిభ

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ఆజీంపేట గ్రామానికి చెందిన బొమ్మగాని మల్లేశం రైతులకు ఉపయోగపడే పలు రకాల పరికరాలు రూపొందించి పలువురి ప్రశంసలు అందుకుంటున్నాడు.

విత్తనం విత్తే యంత్రం..




మల్లేష్ విత్తనం విత్తే యంత్రాన్ని రూపొందించాడు. కూలీలతో విత్తనాలు వేయిస్తే కుప్పలు కుప్పలుగా పడటం లేదా దూరంగా పడటం, గాలికి నాగటి సాలులో కాకుండా బయట పడుతుంటాయి. రైతు నాగలి సాలు తోలి కూలీలతో విత్తనం వేయిస్తే ఆ సాలును మట్టితో పూడ్చడానికి విత్తనం వేసిన సాలు పక్క నుంచి మరో సాలు తోలి గొర్రుతో చదును చేయాల్సి ఉంటుంది. మల్లేష్ రూపొందించిన విత్తనం విత్తే పరికరంతో కూలీలు, పశువుల అవసరం లేకుండా రైతు ఒక్కరే విత్తనం వేసుకోవచ్చు. ముందు విత్తనం పడుతుండగా వెనుక నుంచి విత్తనం పడిన సాలును పూడ్చుకుంటూ వస్తుంది. రెండు చిన్న చక్రాలను ఇరుసుతో కలిపి మధ్యన గింజలు వేసే చక్రాన్ని అమర్చాడు. కింద నాగలి సాలు వచ్చేలా కర్రు అమర్చాడు. ఒక వ్యక్తి పట్టుకుని లాగడానికి పైపు (నాగలి కోల లాగా) అమర్చాడు. రెండు, మూడు కిలోల విత్తనం పట్టేలా చిన్న కుందెన ఏర్పాటు చేశాడు. చక్రాల ఇరుసుకు పళ్లు ఉన్న చక్రం, వి త్తనం తెచ్చేందుకు అమర్చిన చక్రం తిరగడానికి మరో చక్రం అమర్చి దాంతో ఇరుసుకు ఉన్న చక్రానికి బైక్ చైన్ లాంటి చైన్‌తో లింక్ చేశాడు. కుందెనలో విత్తనం పోసి అవి తగినంత మోతాదులో వచ్చేలా రేకును సరిచేసి రైతు కోలలాగా ఉన్న పైపును లాగుతుంటే కింద అమర్చిన కర్రుతో సాలు వచ్చి మధ్యన అమర్చిన చక్రం ద్వారా విత్తనం సాలులో పడుతుంది. వెనుక అమర్చిన పట్టి దాన్ని పూడ్చుకుంటూ వస్తుంది. ఈ పరికరంతో మెట్ట పంటలకు సంబంధించిన ఏ విత్తనమైనా వేయవచ్చు. విత్తనం దగ్గరగా పడాలన్నా, దూరంగా పడాలన్నా మధ్యన విత్తనం వేసే చక్రాన్ని మార్చుకుంటే సరిపోతుంది.

బావిలో నీళ్లు అయిపోగానే...

ఇప్పుడు రైతులంతా ఆటోమెటిక్ స్టార్టర్లు వాడుతున్నారు. దీంతో బావిలో నీరు అయిపోయినా మోటార్ తిరుగుతూనే ఉంటుంది. అలా గంటలు గంటలు నడిచి బుష్‌లు, బేరింగులు దెబ్బతినడం, మోటారు కాలిపోవడం జరుగుతుంది. అలా రైతులు నష్టపోకుండా ఉండేందుకు మల్లేశం బావిలో నీళ్లు అయిపోగానే ఆటోమెటిక్ స్టార్టరు ఆగిపోయేలా ఓ చిన్న పరికరాన్ని రూపొందించాడు. బావిలోకి డీసీ కేబుల్‌కు బాల్ ఉన్న ఒక డబ్బా కట్టి నీటిలోకి వదిలి నిర్దేశించిన ఎత్తులో నీరు ఉన్నప్పుడు ఆటోమెటిక్ స్టార్టర్ ఆన్ అయి నీరు అయిపోగానే ఆటోమెటిక్ స్టార్టర్ ఆఫ్ అయ్యేలా రూపొందించాడు.

యూరియా చల్లే యంత్రం...



రైతులు చేతితో యూరియా వరినారు, నాటులో గుప్పుతారు. అలా గుప్పడంతో ఒక చోట ఎక్కువగా పడటం, మరి కొంత మేర తక్కువగా, అసలు పడకపోవడం జరుగుతుంది. ఎక్కువ పడిన చోట మొక్కలు విపరీతంగా పెరిగిపోతుండగా, యూరియా పడనిచోట మొక్కలు ఎదగవు. అలా కాకుండా సోలార్‌తో యూరియా చల్లే యంత్రాన్ని మల్లేష్ రూపొందించాడు. డబ్బాలో యూరియా పోసి దానికి అమర్చిన డీసీ మోటారు ద్వారా ఫ్యాన్ తిరుగుతుంటే యూరియా అందులోంచి సమానంగా సుమారు 12 అడుగుల వెడల్పుతో పడుతుంది. ఉదహరణకు వాటర్ కూలర్ నీరు పోస్తే అది నడుస్తున్నప్పుడు తంపర్లులా పడినట్లుగా యూరియా జల్లుతుంది.



చెట్టుకు నీరు లేకపోతే..

స్వంత గ్రామంలో తోటలు పెట్టి కొందరు ఉద్యోగాలు చేస్తూనో, వ్యాపారాలు చేస్తూనో వేరే చోట ఉంటుంటారు. అలాంటి వారి కోసం తమ తోట ఎండిపోతుందేమోనన్న బెంగ లేకుండా చెట్టుకు నీరు లేనట్టయితే తమ సెల్‌ఫోన్‌కు ఎస్ఎంఎస్ పంపే పరికరాన్ని కూడా రూపొందించాడు. చెట్టు మొదట రెండు మేకులు కొట్టి వాటికి రెండు వైర్లు చుట్టి ఆ వైర్లను సెల్ కిట్టుకు మైక్రో కంట్రోల్ సిస్టమ్ ద్వారా పనిచేసేలా కనెక్షన్ ఇస్తాడు. అందులో సిమ్ ఉంటుంది. ఆ చెట్టుకు తేమ లేనపుడు అక్కడ అమర్చిన సెల్ కిట్టు ద్వారా యజమాని వద్ద ఉన్న సెల్‌కు ఎస్ఎంఎస్ లేదా వాయిస్ మెస్సేజ్ వెళ్తుంది.

ప్రభుత్వం సహకారం అందిస్తే...

● బొమ్మగాని మల్లేష్



నూతన పరికరాలు తయారు చేయడానికి డబ్బు ఖర్చువుతుంది. వాటికి ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత నాకు లేదు. స్వచ్ఛంద సంస్థలు, మిత్రులు అందిస్తున్న సహకారంతో నూతన పరికరాలు రూపొందిస్తున్నాను. ప్రభుత్వం సహకారం అందిస్తే వివిధ వర్గాల ప్రజలకు ఉపయోగపడే మరిన్ని నూతన పరికరాలు రూపొందిస్తాను. నేను రూపొందించిన సోలార్ పవర్ స్ప్రేయర్, విత్తనాలు వేసే పరికరానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే వాటిని రైతులు ఎక్కువగా వినియోగించుకుంటారు.

మూసీ ప్రక్షాళన ఇకనైనా జరిగేనా..!

- రూ.66కోట్లకు ప్రతిపాదనలు పంపిన అధికారులు
- మంజూరు చేస్తామన్న మంత్రి హరీష్‌రావు



(ఆంధ్రజ్యోతి, సూర్యాపేట)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత అతి పెద్ద ప్రాజెక్టు అయిన మూసీ నేటి వరకు ఆధునికీకరణకు నోచుకోలేదు. ఇటీవల మిర్యాలగూడెంకు వచ్చిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు మూసీ ప్రాజెక్టు ఆధునికీకరణకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నిధులు మంజూరైతే కాల్వ చివరి పంటలకు కూడా సాగునీరు అందుతుంది. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం రామచంద్రాపురం ఆవాస ప్రాంతం రత్నాపురం పరిధిలో మూసీ ప్రాజెక్టును నిర్మించారు. ఖరీఫ్‌లో 30 వేల ఎకరాల ఆరుతడి పంటలకు నీరు అందించాలని ప్రాజెక్టు డిజైన్ చేశారు. మూసీ నీటి సామర్థ్యం 4.46టీఎంసీలు కాగా అధిక భాగం పూడికతో నిండిపోయింది. కృష్ణా నదీ నుంచి వరదలు వచ్చినప్పుడు మాత్రం మూసీ ప్రాజెక్టు నిండిపోతుంది. ప్రాజెక్టు గరిష్ఠం నీటి మట్టం లెవల్ 645 అడుగులు కాగా ప్రస్తుతం 637.5అడుగులకు నీరు చేరుకుంది. మూసీ కుడి, ఎడమ కాల్వ పరిధిలో నకిరేకల్, సూర్యాపేట నియోజకవర్గాల్లోని గ్రామాలు ఉన్నాయి. ప్రాజెక్టులో పూడిక దశాబ్దాల తరబడి తీయకపోవడంతో పాటు ప్రాజెక్టు ఆధు ని కీకరణకు ప్రభుత్వం ఏ మాత్రం నిధులు కేటాయించలేదు. మూసీ డ్యాంకు 20 గేట్లు ఉండగా, వీటిలో 12 క్రస్ట్ గేట్లు కాగా, 8 రెగ్యులర్ గేట్లు ఉన్నాయి. పాతబడిన 20 గేట్లను తీసివేసి కొత్త గేట్లను అమర్చారు. వీటికోసం ప్రభుత్వం రూ.18.50 కోట్లు కేటాయించింది. వాస్తవానికి సూర్యాపేట పట్టణానికి మంచినీరు కూడా మూసీ నుంచే సరఫరా చేస్తున్నారు. 30 వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుందన్న అంచనాతో మధ్యతరహా ప్రాజెక్టుగా ఉన్న మూసీని భారీ ప్రాజెక్టుగా గుర్తించారు.

ఆధునికీకరణకు ప్రతిపాదనలు....

మూసీ ప్రాజెక్టు ఎడమకాల్వ పొడవు 33 కిలోమీటర్లు కాగా 15,230 ఎకరాల ఆరుతడి పంటలు సాగులోకి రావాల్సి ఉంది. మూసీ కుడికాల్వ పొడవు 42 కిలోమీటర్లు కాగా దీని కింద 14,770 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించాల్సి ఉంది. కుడి, ఎడమకాల్వలు పూర్తిగా దెబ్బతిన్నాయి. 1990లో నేషనల్ వాటర్ మిషన్ నుంచి రూ.కోటి మాత్రమే మంజూరయ్యాయి. ఆ నిధులతో అక్కడక్కడా లైనింగ్, పిచ్చిమొక్కలను తొలగించారు. కాల్వలు శిథిలావస్థకు చేరాయి. కాల్వల్లో ఎక్కడా చూసిన పిచ్చి మొక్కలే కనిపిస్తున్నాయి. పలుచోట్ల తూములు దెబ్బతిన్నాయి. మూసీ ఎడమ కాల్వ కింద వేములపల్లి మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు చేరాల్సి ఉండగా నేటి వరకు కూడా చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు. తూములకు షట్టర్లు లేకపోవడం వల్ల అధిక శాతం నీరు వృథా అవుతుంది. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రూ.18.50కోట్ల నిధులతో ప్రాజెక్టులో 20కొత్త గేట్లను నిర్మించడం వలన ప్రాజెక్టు నుంచి నీటి వృథా తగ్గిపోయింది. 4కిలో మీటర్ల బీటీ రోడ్డును ప్రాజెక్టుపై నిర్మించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవుతో లైటింగ్ ఏర్పాటు చేయగా, 4 కిలో మీటర్ల పొడవు గల రక్షణ గోడను నిర్మించారు. ఆధునీకరణకు మరిన్నీ నిధులు కేటాయిస్తే కనీసం ఒక పంటకైనా రైతులకు సాగు నీరు లభిస్తుంది. సూర్యాపేట, నకిరేకల్, మిర్యాలగూడెం నియోజక వర్గాలలోని పలు గ్రామాల రైతులు మూసీ ఆధునీకరణపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాల్వలను శుభ్రం చేయడం, తూములకు షట్టర్లు బిగించడం, బెడ్‌లైనింగ్, స్ట్రక్చర్ల నిర్మాణం, అండర్‌టన్నెల్ నిర్మిస్తే 30వేల ఎకరాల సాగులోకి వచ్చే వస్తాయి.

ప్రతిపాదనలు పంపాం : ఈఈ సంజీవరెడ్డి

మూసీ ఆధునికీకరణ కోసం మూడు నెలల కోసం ప్రభుత్వానికి రూ.66.92కోట్ల ప్రతిపాదనలు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు మొదలుపెడతాం.

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. What is PMVVY? Give details.
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. Current Account and Saving Account (CASA) deposits are called as what?
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. Which type of General Insurance Policies can be purchased online?
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. When a person can renew his general insurance policy?
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. What is the premium per member under PMSBY?
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. Who is the Master Policy Holder for PMSBY?
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

14. What is "Group insurance"?
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. What is the method of Appropriation of Premium in PMSBY?
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. Who can approach Insurance Ombudsman?
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. Is there any time limit to approach the insurance ombudsman?
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

